


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 3 సంచిక: 291, పేజీలు - 08

శుక్రవారం, ఫిబ్రవరి 2, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# 7లక్షల వరుకు నో ట్యాక్స్

**- మధ్యంతర బడ్జెట్ అంచనా రూ.47.66 లక్షల కోట్లు**

- పదేళ్లలో 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి
- పన్ను శ్లాబులు యథాతథంగా కొనసాగుతాయని ప్రకటన
- కార్పొరేట్ ట్యాక్స్ రేటు 22 శాతానికి తగ్గించిన కేంద్ర మంత్రి
- ఎఫ్డీఐ అంటే ఫస్ట్ డెవలప్ ఇండియా.. అంటూ మంత్రి కొత్త నిర్వచనం
- పరిశోధన, సృజనాత్మకతకు రూ. లక్ష కోట్ల నిధి ఏర్పాటుకు హామీ
- రక్షణ శాఖకు పెద్దపీట.. రూ.6.2 లక్షల కోట్ల కేటాయింపు
- గ్రామీణాభివృద్ధికి రూ.1.77 లక్షల కోట్లు
- రైల్వేకు రూ.2.55 లక్షల కోట్లు ప్రకటించిన కేంద్ర మంత్రి






**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో గురువారం వచ్చే ఆర్థిక ఏడాది 2024- 25కి సంబంధించిన తాత్కాలిక బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందన్నారు. సుస్థిరమైన అభివృద్ధే లక్ష్యంగా ఆర్థిక విధానాలు ఉంటాయన్నారు. అయితే, ఈ బడ్జెట్ లో ఎలాంటి తాయిలాలు ప్రకటించలేదు. అలాగే పన్ను శ్లాబుల్లోనూ ఎలాంటి మార్పు చేయలేదు ఆర్థిక మంత్రి. ఈ క్రమంలో నిర్మలమ్మ బడ్జెట్ ప్రసంగంలోని ముఖ్యమైన అంశాలను ఓసారి తెలుసుకుందాం.

### నాలుగు వర్గాలకు అధిక ప్రాధాన్యం..

కేంద్ర ప్రభుత్వం నాలుగు వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు ఆర్థిక మంత్రి. అందులో పేదలు, యువత, మహిళలు, అన్నదాతలు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వారిని శక్తిమతం చేసినట్లు చెప్పారు. కుల మత ఆర్థిక బేధాలు లేకుండా అన్ని వర్గాలకు సమానమైన అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. 2047 నాటికి దేశంలో పేదరికం లేకుండా చేయాలనే లక్ష్యంగా ఉన్నట్లు చెప్పారు.

### 80 కోట్ల మందికి ఉచిత రేషన్..

దేశంలోని పేద ప్రజలకు ఉచిత రేషన్ అందిస్తున్నామని తెలిపారు ఆర్థిక మంత్రి. దాదాపు 80 కోట్ల మంది దీని ద్వారా లబ్ధి పొందుతున్నారని గుర్తు చేశారు. అలాగే రైతులకు మద్దతు ధరను 6లో ▶

## ఏ సెక్టార్‌కు ఎంత.?

- రక్షణ రంగానికే రూ.6.2 లక్షల కోట్లు
- రైల్వే రంగానికి రూ.2.55 లక్షల కోట్లు
- ఉపరితల రవాణా, జాతీయ రహదారులకు రూ.2.78 లక్షల కోట్లు
- వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ కోసం రూ.2.13 లక్షల కోట్లు
- హోం శాఖకు రూ.2.03 లక్షల కోట్లు
- గ్రామీణాభివృద్ధి కోసం రూ.1.77 లక్షల కోట్లు
- రసాయనాలు, ఎరువులు రూ.1.68 లక్షల కోట్లు
- కమ్యూనికేషన్లు రూ.1.37 లక్షల కోట్లు
- వ్యవసాయం, రైతు సంక్షేమం కోసం రూ.1.27 లక్షల కోట్లు

## కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఇలా

- గ్రామీణ ఉపాధి హామీ పథకం - రూ.86 వేల కోట్లు
- ఆయుష్మాన్ భారత్ - రూ.7,500 కోట్లు
- పారిశ్రామిక ప్రోత్సాహకాలు - రూ.6,200 కోట్లు
- సెమీ కండక్టర్స్, డిస్ ప్లే ఎకో వ్యవస్థల తయారీ
- రూ.6,903 కోట్లు
- సోలార్ విద్యుత్ గ్రిడ్ - రూ.8,500 కోట్లు
- గ్రీన్ హైడ్రోజన్ మిషన్ - రూ.600 కోట్లు

# ప్రభుత్వ ఏర్పాటుకు మేం రెడీ

**- గవర్నర్‌ను కలిసి సమ్మతి తెలిపిన కాబోయే సీఎం**




**రాంచీ (ప్రశ్న న్యూస్)** ఝార్ఖండ్ లో ప్రభుత్వ ఏర్పాటుకు తమను ఆహ్వానించాల్సిందిగా రాష్ట్రంలోని ముక్తి మోర్చా పార్టీ నాయకుడు చంపయ్ సోరేన్ గవర్నర్ సీపీ రాధాక్రిష్ణన్ ను కోరారు. ఈ మేరకు ఆయన గురువారం (ఫిబ్రవరి 1) రాంచీలోని రాజ్ భవన్ కు వెళ్లి గవర్నర్ ను కలిశారు. అధికార జార?ండ్ ముక్తి మోర్చా - కాంగ్రెస్ - రాష్ట్రీయ జనతాదళ్ కూటమిలోని ఐదుగురు ఎమ్మెల్యేలను వెంటబెట్టుకొని చంపయ్ రాజ్ భవన్ కు వెళ్లారు. తనకు ఆ కూటమిలోని 43 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని గవర్నర్ కు తెలిపారు. 6లో ▶

# మేడారం భక్తులకు శుభవార్త

**- ఎన్విరాన్మెంట్ పన్ను చెల్లించాల్సిన పని లేదు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మేడారం సమ్మక్క, సారలమ్మను దర్శించుకునేందుకు భక్తులు ఇప్పటి నుంచి తరలివెళ్తున్నారు. అయితే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రేవంత్ సర్కార్ అన్ని రకాల చర్యలు తీసుకుంటోంది. కాగా రాష్ట్రం నలుమూలల నుంచి మేడారానికి వస్తున్న భక్తులకు టోల్ గేట్ ఫీజులని, పర్యావరణ రుసుములంటూ అదనపు భారం పడుతోంది. దీనిపై ఇప్పటికే చాలా మంది ప్రభుత్వానికి విన్నవించుకోగా కీలక నిర్ణయం తీసుకుంది. జాతర ముగిసే వరకు అక్కడ అటవీశాఖ వసూలు చేస్తున్న పర్యావరణ రుసుమును నిలిపివేస్తున్నట్లు సర్కార్ ప్రకటించింది. అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సూచన 6లో ▶

# ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణం

**- ప్రతిపక్ష నేతగా బాధ్యతల స్వీకరణ**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. కేసీఆర్ చేత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. బాత్ రూంలో జారి పడటంతో తుంటికి గాయమైన కేసీఆర్ స్టిక్ సాయంతో మెల్లగా నడుస్తున్నారు. కొత్ బెంజ్ కారులో వచ్చిన ఆయనకు అసెంబ్లీ వద్ద పార్టీ నేతలు స్వాగతం పలికారు. కేసీఆర్ వెంట బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు, పల్లా రాజేశ్వరరెడ్డి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, 6లో ▶

## టీడీపీ కంచుకోటలపై
# జగన్ చూపు

**- వైనాట్ 175 అంటున్న వైసీపీ చీఫ్**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** రెండోసారి ముఖ్యమంత్రి పీఠంపై కన్నేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైనాట్ 175 అంటూ ప్రతిన బూనారు. ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశానికి ఒక్కటంటే ఒక్కసీటు రాకుండా చేసి ఆ పార్టీని భూస్థాపితం చేయాలని కంకణం కట్టుకున్నారు. అందులో భాగంగా తెలుగుదేశం కంచుకోట సీట్లు, ముఖ్యనేతలు బరిలో దిగే నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించారు. పార్టీలోని కీలక నేతలకు అక్కడి బాధ్యతలు అప్పగించి నిరంతరం సమీక్షిస్తున్నారు. ఈ సీట్లలో పాగా వేసేందుకు సామ, దాన ,దండోపాయలన్నీ వినియోగిస్తున్నారు. 6లో ▶

### కుప్పంపై కన్నేశారు

# తెలంగాణను పునర్ నిర్మిద్దాం

**- ఐపీఎస్‌ల గెట్ టు గెదర్‌లో రేవంత్‌రెడ్డి**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆర్థికంగా, సామాజికంగా విధ్వంసమైన తెలంగాణను పునర్ నిర్మించాల్సిన అవసరం ఉందని, ఇందులో పోలీసులు కీలక పాత్ర పోషించాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్‌లో జరిగిన ఐపీఎస్ ఆఫీసర్ల గెట్ టు గెదర్ కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులపై ప్రభుత్వ పెత్తనం ఉండబోదన్నారు. తాము పాలకులం కాబట్టి, పోలీసులను సబ్‌ఆర్డినేట్లుగా చూసే పద్ధతి తమ ప్రభుత్వంలో ఉండదన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు వచ్చిన ఓ అవకాశంగా మాత్రమే ఈ అధికారాన్ని తాము భావిస్తున్నామని, ప్రజలకు సేవ చేయడంలో అందరినీ కలుపుకుపోతామని సీఎం అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, పునర్ నిర్మాణంలో పోలీసులు ఇచ్చే సలహాలు, సూచనలను వినమ్రంగా స్వీకరిస్తామని సీఎం అన్నారు. గత పదేండ్ల కాలంలో రాష్ట్రం ఆర్థికంగా, సామాజికంగా దెబ్బతిన్నదని, ఈ పరిస్థితి నుంచి తెలంగాణను బయటపడేయాల్సిన సమయం వచ్చిందని సీఎం అన్నారు. ఈ పనిలో పోలీస్ ఆఫీసర్లు క్రియాశీలక పాత్ర పోషించాలని కోరారు. రాష్ట్రంలో డ్రగ్స్ 6లో ▶



# మరో రెండు గ్యారంటీల అమలు

**- ప్రజాపాలన దరఖాస్తు సమీక్షలో సీఎం రేవంత్**

- **ఈ బడ్జెట్ లోనే నిధుల కేటాయింపు**
- **అర్హులందరికీ లబ్ధి చేకూరేలా పథకాల అమలు**
- **ఒక్క అర్హుడికి కూడా నష్టం జరకుడదన్న సీఎం**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల్లో మరో రెండు గ్యారంటీలను అమలు చేద్దామని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నఅర్హులందరికీ లబ్ధి జరిగేలా గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. మరో రెండు గ్యారంటీల అమలుకు సన్నాహాలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన దరఖాస్తులపై గురువారం (ఫిబ్రవరి 1) సచివాలయంలో కేబినేట్ సబ్ కమిటీ మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఎం వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ సమావేశంలో ఉన్నారు. రూ.500కు గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకాలపై సంబంధిత విభాగాల అధికారులతో చర్చించారు. ఈ మూడు గ్యారంటీల అమలుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికతో 6లో ▶

# తెరుచుకున్న 'జ్ఞానవాపి' భూగర్భ గృహం

**- 30 ఏళ్ల తర్వాత హిందువుల పూజలు - హైకోర్టుకెక్కిన ముస్లిం సంఘాలు**



**వారణాసి (ప్రశ్న న్యూస్)** ఉత్తర్‌ప్రదేశ్ వారణాసిలో ఉన్న జ్ఞానవాపి మసీదు-మందిరం వివాదం మరో మలుపు తిరిగింది. మసీదు కాంప్లెక్స్‌లోని వ్యాస్ కా తెహ్కానా నేలమాళిగలో పూజలు చేసుకోవచ్చని వారణాసి జిల్లా కోర్టు తీర్పు ఇచ్చిన వేళ హిందువులు పూజలు ప్రారంభించగా దీనిపై ముస్లిం పక్షాలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. దీంతో హిందూ దేవుళ్లకు పూజలు చేసుకోవచ్చిన వారణాసి జిల్లా కోర్టు ఇచ్చిన ఆదేశాలను సుప్రీం కోర్టులో సవాల్ చేశాయి. అయితే ముందుగా హైకోర్టుకు వెళ్లాలని సుప్రీం కోర్టు పేర్కొనడంతో చివరికి అలహాబాద్ హైకోర్టుకు ఈ వివాదం చేరింది.ఈ కేసులో హిందూ పక్షాల తరఫున వాదిస్తున్న లాయర్ విష్ణు శంకర్ జైన్ తెలిపిన వివరాల ప్రకారం గురువారం తెల్లవారుజామున 3.30 గంటలకు మంగళ హారతి కార్యక్రమం నిర్వహించారని 6లో ▶

# సీఎంను కలిస్తే ట్రాప్‌లో పడే ఛాన్స్



**- ఎమ్మెల్యేలకు కేసీఆర్ సూచనలు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రాజకీయం ఆసక్తికరంగా మారుతోంది. ఇన్ని రోజులు అనారోగ్యం కారణంగా రెస్ట్ తీసుకున్న గులాబీ బాస్ కేసీఆర్ గురువారం రోజే బయటికి వచ్చారు. అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ సమక్షంలో గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ క్రమంలోనే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు గులాబీ బాస్ కేసీఆర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలిచేందుకు అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యాచరణ గురించి పార్టీ నేతలకు అధినేత దిశానిర్దేశం చేశారు. నేతలంతా పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావాలని కేసీఆర్ 6లో ▶

## డోజీతో రోగి భద్రత కోసం మెరుగైన చికిత్స

- మెడికవర్ ఛైర్మన్ డాక్టర్ అనిల్ కృష్ణ
- డోజీతో కలిసి స్మార్ట్‌కేర్ ఏమెడికవర్ కార్యక్రమాన్ని పరిచయం చేసిన మెడికవర్ హాస్పిటల్స్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మేడ్-ఇన్-ఇండియా సాంకేతికత, డోజీ మెడికవర్ హాస్పిటల్స్‌లో మెరుగైన రోగి భద్రత కోసం వైద్యపరమైన క్షీణతను ముందుగానే గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు మెడికవర్ హాస్పిటల్స్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కృష్ణ అన్నారు. గురువారం ఆయన మెడికవర్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ..భారతదేశంతో సహా 12 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న గ్లోబల్ హెల్త్‌కేర్ పవర్‌హౌస్ అయిన మెడికవర్ హాస్పిటల్, డోజీ యొక్క అత్యాధునిక రిమోట్ పేషెంట్ మానిటరింగ్ టెక్నాలజీని ఏకీకృతం చేయడం ద్వారా పేషెంట్ కేర్‌లో సంచలనాత్మకమైన మార్పు తీసుకొస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే స్మార్ట్‌కేర్ ఏమెడికవర్ కార్యక్రమంను ప్రారంభించినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమం ఆరోగ్య సంరక్షణ, దేశంలో రోగి భద్రత పరంగా నూతన ప్రమాణాలను నిర్దేశించాలనే మెడికవర్ యొక్క తిరుగులేని నిబద్ధతకు నిదర్శనం అన్నారు.రోగుల భద్రత పరంగా నూతన శకానికి నాంది పలుకుతూ డోజీ యొక్క 'మేడ్-ఇన్-ఇండియా' సాంకేతికతను స్వీకరిస్తుందన్నారు. రోగులకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందిస్తామనే భరోసా అందించటానికి అధునాతన డిజిటల్ పరిష్కారాలపై ఆధారపడి , ఆరోగ్య సంరక్షణ యొక్క నూతన ప్రమాణాలను ఏర్పాటు చేసే దిశగా వేసిన కీలకమైన ముందడుగును స్మార్ట్‌కేర్ ఏమెడికవర్ కార్యక్రమం సూచిస్తుందన్నారు. ప్రతి 100 డోజీ కనెక్ట్ చేయబడిన పడకల కోసం 144 మంది ప్రాణాలు కాపాడబడతాయని అంచనా వేసినట్లు తెలిపారు. మెడికవర్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎ.శరత్ రెడ్డి మాట్లాడుతూ కార్డియాలజీ రంగంలో సాంకేతికత ప్రభావాన్ని వివరించారు. కార్డియాలజీ రంగంలో సమయానుకూలంగా ఖచ్చితమైన పర్యవేక్షణ చాలా ముఖ్యమైనదని, డోజీ రిమోట్ హెల్త్ మానిటరింగ్ సిస్టమ్ ముఖ్యమైన వైటల్స్ నిరంతర ట్రాకింగ్‌ని అనుమతిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీహరి కృష్ణ, మెడికవర్ హాస్పిటల్స్ గ్రూప్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సతీష్ కుమార్ కైలాసం, డోజీ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు ముదిత్ దండ్‌వతె తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్ ను కలిసిన ఎమ్మెల్యే అరికపూడి గాంధీ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తాను గెలిచిన మెదక్ జిల్లా గజ్వేల్ ఎమ్మెల్యేగా అసెంబ్లీ స్పీకర్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ మర్యాద పూర్వకంగా కేసీఆర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## పదవి కాలం ముగిసిన సందర్భంగా లొంక కేసారం సర్పంచ్ ఎండి మంజూర్ కి ఘన సన్మానం



మంథని( ప్రశ్న న్యూస్) లొంక కేసారం గ్రామపంచాయతీ పాలకవర్గ పదవీ కాలం ముగిసిన సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎండి మంజూర్, ఉపసర్పంచ్ ఒజ్జ ఓదెలు వార్డ్ సభ్యులను ఎంపిటిసి,కార్యదర్శి పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు మర్యాదపూర్వకంగా శాలువా తో సన్మానించి ఐదు సంవత్సరాలుగా వారు చేసిన సేవలను కొనియాడారు.సర్పంచ్ ఎండి మంజూర్ మాట్లాడుతూ సర్పంచ్ గా నన్ను నాతోపాటు పాలకవర్గాన్ని ఎన్నుకున్నందుకు గ్రామ ప్రజలకు



ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ గడిచిన ఐదు సంవత్సరాలుగా గ్రామంలోని డ్రైనేజీలు, వీధి దీపాలు, పల్లె ప్రగతి, వానర వనం, రోడ్లు,ఇంకుడు గుంతలు మొదలగు పనులు 100% పూర్తి అవడంలో మాకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మాకు ఈ అవకాశం ఇచ్చినందుకు గ్రామ ప్రజలకు గ్రామ పాలకవర్గానికి సన్మానం చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొట్టె సందీప్, కార్యదర్శి అమల, సిఎ, అంగన్వాడి, ఆశ వర్కర్లు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

# క్రీడలు మానసిక శారీరక ఉల్లాసాన్ని పెంచుతాయి

- సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి - ఘనంగా ప్రారంభమైన సైబరాబాద్ ఆరవ వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్





శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో గురువారం సైబరాబాద్ ఆరవ వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ - 2024 ఘనంగా ప్రారంభమైంది.సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి, జోనల్ డీసీపీలు కలిసి బెలూన్లు, పావురాలను ఎగురవేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ముందుగా సీపీ వివిధ జోన్ ల నుంచి వచ్చిన పోలీస్ క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ముందుగా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో పాల్గొంటున్న సిబ్బందిని అభినందించారు. పోలీసు సిబ్బంది అందరూ తప్పకుండా స్పోర్ట్స్ ఈవెంట్స్ లో పాల్గొనాలని కోరారు. సీనియర్ ఆఫీసర్లు కూడా ఏదైన ఒక ఈవెంట్ లో పాల్గొని స్పోర్ట్స్ మీట్ ను విజయవంతం చేయాలని కోరారు. పోలీసులు విధుల్లో ఒత్తిడి నుంచి బయటపడడానికి క్రీడలు తోడ్పడతాయన్నారు. పోలీసులు శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవడానికి క్రీడలు దోహదపడతాయన్నారు. క్రీడలు ఆరోగ్యంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయన్నారు. పోలీసు సిబ్బంది శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉన్నప్పటికీ వారి ఆరోగ్యం, మానసికోల్లాసం కోసం ప్రతీ సంవత్సరం వార్షిక స్పోర్ట్స్ మీట్ ను నిర్వహించడం జరుగుతుందన్నారు. తెలంగాణ పోలీసు సిబ్బంది ఎన్నో ప్రతిష్టాత్మకమైన అవార్డులు అందుకున్నారన్నారు.మూడు రోజుల పాటు జరిగే ఈ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ను తమ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి వారి టీమ్ లను ఉత్సాహపరచాలన్నారు.సైబరాబాద్ సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్ మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుండి మూడవ తేదీ వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ క్రీడల్లో వివిధ జోన్ల, వింగ్స్ చెందిన పోలీసు క్రీడాకారులు ఉత్సాహంతో పాల్గొంటున్నారన్నారు. పోలీసులు క్రీడల్లో పాల్గొనాలని కోరారు. నిత్య జీవితంలోనూ వ్యాయామాన్ని భాగం చేసుకోవాలన్నారు. వెయ్యి మందికి పైగా పోలీస్ సిబ్బంది ఈ ఈవెంట్స్ లో పాల్గొననున్నారు. ఇందులో 150 మందికి పైగా విమెన్ స్టాఫ్ పాల్గొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ డీసీపీ క్రైమ్స్ నర్సింహాతో పాటు ఆయా డివిజన్ల డీసీపీలు, పోలీసు సిబ్బంది, మినిస్టీరియల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి సుందరకాండ పారాయణం

### శ్రీ భలవీర హనుమాన్ దేవాలయంలో భక్తుల ఏర్పాట్లు



మంథని( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ పరిధిలోని బోయినపేట గ్రామంలోని ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ భలవీర హనుమాన్ దేవాలయంలో ఈ నెల 2వ తేదీన నాలుగో తేదీ వరకు సుందరకాండ పారాయణ కార్యక్రమాన్ని భక్తులు నిర్వహించనున్నారు. సుందరకాండ పారాయణం తో పాటు మన్యుసూక్త జపము, అష్టోత్తర శత కలశ కార్యక్రమం శాస్త్రవేత్తంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం 8.35 లకు గణపతి పూజ స్వస్తి పుణ్యాహ వచనము, మాతృక అఖండ దీపారాధన, రిత్విక్ వరణము,దేవతా స్థాపనము, పారాయణ జపము, అగ్నిస్థాపనము, హారతి, మంత్రపుష్పం కార్యక్రమములు ఉంటాయన్నారు. అలాగే 3వ తేదీన ఉదయం 8.35 నుండి సాయంత్రం 5.30 వరకు జపము పారాయణము, హవనము, కలశస్థాపనము, హారతి, మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. చివరి రోజైన 4వ తేదీన ఉదయం నుండి సాయంత్రం వరకు దేవతా పూజ, మూలమంత్ర హవనము, పూర్ణాహుతి మహా అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని వారు పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమాలు మంథని వేద బ్రాహ్మణ పండితులు నల్లగొండ మదన గోపాల్ శర్మ, బ్రహ్మశ్రీ దుద్దిల్ల మారుతి గార్లచే నిర్వహించనున్నట్లు శ్రీ భలవీర హనుమాన్ దేవాలయ కమిటీ భక్త బృందం అలాగే గొల్లగూడెం గ్రామ ప్రజలుతెలిపారు.

## ఇంటికి వెళ్లే రోడ్డును కబ్జా చేస్తున్నారని మునిసిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు

మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీపాద కాలనీలో గతంలో ప్రభుత్వం నిరుపేదలకు కేటాయించిన నివేసి స్థలాలలో ఇల్లు నిర్మించుకొని ఉంటున్నారు ఇప్పుడు కొంతమంది ఇండ్ల పట్టాలు లేని వ్యక్తులు రోడ్డు భూమిని కబ్జా ఇండ్లు నిర్మిస్తున్నారని మంథని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున కు మాటూరు స్వ రూ ప ఫిర్యాదు చేసింది.

## తమ సమస్యలు పరిష్కరించండి

### ప్రభుత్వానికి ఎన్‌ఎచ్‌ఎం ఉద్యోగుల మొర



సుల్తాన్ బజార్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేసే ఉద్యోగుల పరిస్థితి చూస్తుంటే పెనం పైనుండి పోయ్యిలో పడిన చందంగా మారింది. నెలల తరబడి జీత భత్యాల కోసం ఎదురు చూస్తు నిరాశ నిస్పృహలతో జీవితాలను నెట్టు కొస్తున్నారు. గత మూడు నెలలుగా జీత భత్యాలు అందలేదని, ఈ విషయంలో ఆధికారులను సంప్రదించినను స్పందన లేదని వాపోయారు. గత ప్రభుత్వంలో తమ శ్రమను దోపిడి చేసారు, కాని తమ సమస్యల పట్ల ఏనాడు పట్టించుకోలేదని తమ నిస్సహాయతను వ్యక్తం చేసారు. కరోనా, క్షయ, ఎచ్ ఐ వి వంటి భయంకర వ్యాధులకు సైతం ఎదురొడ్డి తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి రోగులకు అందించిన తమ సేవలను గత పాలకులు విస్మరించారని ఆవేధన వ్యక్తం చేసారు. గత పీఅర్సీ అమలు చేస్తు 30 శాతం పిట్ మెంట్ కు సంబందించిన ఏరియర్స్ జూన్ 2022 నుండి 2023 వరకు రావలసిన ఏరియర్స్ నేటికి అందలేదని, దీనిపై గత ప్రభుత్వానికి ఎన్ని సార్లు మెరపెట్టుకున్నను మా విన్నపాలు బుట్ట పాలై అరణ్యరోదనగానే విగిలాయని ఆవేధన వ్యక్తం చేస్తు రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంపై పుట్టెడు ఆశలతో కళ్ళల్లో వత్తులు వేసుకొని ఎదురు చూస్తున్నామని ఎన్‌ఎచ్‌ఎం ఎంప్లాయీస్ పెడరేషన్ అధ్యక్షులు శ్రావన్ కుమార్ తెలిపారు. ఎలాంటి విపత్కర పరిస్థితులకైనను తట్టుకొని రోగులకు సేవలందించడంలో ఎన్‌ఎచ్‌ఎం సిబ్బందికి ఉన్న నిబద్దతకు కొలమానం లేదని, కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించి, తమకు రావలసిన గత పీఅర్సీ 8 నెలల ఏరియర్స్ ను విడుదల చేసి చిన్న జీతాలతో సతమతమవుతు బ్రతుకు బండిని లాగుతున్న ఎన్‌ఎచ్‌ఎం ఉద్యోగులకు ప్రతి నెల జీత భత్యాలను ఇస్తు రోగులకు మరింత సేవలు అందించేలా తమకు కొత్త ఊపిరి అందించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్యశాఖా మంత్రి దామోదర రాజనర్సింహ ను కోరుచున్నారు.

## జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓట్ అవగాహన సదస్సు





మంగపేట(ప్రశ్న న్యూస్) మండలంలోని తహశీల్దార్ ఆఫీస్ లో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టభద్రుల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలి ఓట్ వేయడానికి ఎటువంటి పత్రాలు జతపర్చాలి అనే విషయాన్ని మంగపేట మండల తహశీల్దార్ డిప్యూటీ తహశీల్దార్ వివరించారూ ఈకార్యక్రమంలో కమలాపురం జెడ్పిఎస్ హైస్కూలు హెడ్మాస్టర్ గడ్డి శ్రీనివాస్ జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ వైస్ చైర్మన్ పుల్లంశెట్టి అజయ్ ప్రధానకార్యదర్శి మునిగాల రాకేష్ కార్యదర్శి ఆత్మకూరి సతీశ్ కోశాధికారి కొండపర్తి నగేష్ ట్రస్ట్ కార్యవర్గ సభ్యులు రోహిత్ఇంత్యాజ్ రాజు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న టేకు కలపను పట్టుకున్న ఫారెస్ట్ అధికారులు





ములుగు(ప్రశ్న న్యూస్) వెంకటాపురం మండలం ఫారెస్ట్ సబ్ డివిజన్ పరిధి వెంకటాపురం రేంజ్ సరిహద్దులోని చత్తీస్గడ్ రాష్ట్రం నుండి అక్రమంగా టేకు కలపను తీసుకువచ్చి వెంకటాపురం మండలలోని ఏదిర గ్రామానికి దగ్గరగా ఉన్న గోదావరి నది గుండా పడవల మీద దాటించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పినపాక అశ్వాపురం ప్రాంతాలకు తరలిస్తున్నట్లు సమాచారం మేరకు వెంకటాపురం అటవీశాఖ అధికారులు.ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చంద్రమౌళి ఆధ్వర్యంలో ఎదిర గోదావరి పరివాహక ప్రాంతాల్లోని ఇసుక ర్యాంపు సమీపంలో ఆకస్మికంగా దాడులు నిర్వహించి పదమూడు టేకు దుంగలను ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.వీటి విలువ సుమారు లక్షా అరవై వేల రూపాయలు ఉంటుందని అంచనా. అధికారుల దాడులను ముందే పసిగట్టిన అంతరాష్ట్ర కలప స్మగ్లర్లు అక్కడి నుండి పరారయ్యారు. ఎఫ్ ఆర్ వో చంద్రమౌళి గురువారం మీడియాకు ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.చత్తీస్గడ్ రాష్ట్రం అటవీ ప్రాంతం నుండి తీసుకువచ్చిన టేకు దుంగలను గోదావరి పరివాహక ప్రాంతంలో ఇసుకలో పాతిపెట్టి తమకు అనుకూలమైన సమయాల్లో అవతలి ఒడ్డుకు దాటించి సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. స్వాధీనం చేసుకున్న టేకు దుంగలతో పాటు అనుమానాస్పదంగా ఉన్న రెండు వాహనాలను వెంకటాపురం ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి తరలించారు.అక్కడినుండి ఏటూరు నాగారం ఫారెస్ట్ సబ్ డివిజన్ కార్యాలయానికి తరలించనున్నట్లు తెలిపారు.ఈ దాడుల్లో ఎదిర సెక్షన్ ఆఫీసర్ రాజేష్ బీట్ ఆఫీసర్ సంతోష్ వెంకటాపురం ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

# పావురాలతో తీవ్ర ఉదరకోశ వ్యాధులు

## - పావురాల స్థావరాలను తొలగించడంలో సోయిలేని జీహెచ్ఎంసీ





హైదరాబాద్(ప్రశ్న న్యూస్) ప్రేమకు శాంతికి చిహ్నం పావురాలు. మన దేశంలో పావురాల పెంపకం అనాధిగా సాగుతుంది. అయితే ప్రస్తుతం పల్లెలు, పట్టణాలు, నగరాలలో పావురాల సంతతి పెరిగి పోవడంతో జనాలకు తీవ్ర అనారోగ్య సమస్య తలెత్తుతున్నాయి. గతంలోనే పావురాల పెంపకం నిషేధాన్ని విధించగా దానిని తుంగలో తుంగలో తొక్కి పావురాల పెంపకాన్నే ఒక పెద్ద మాఫియాగా మార్చేశారు. గతంలో మక్కామసీదు, చార్మినార్, ఉస్మానియా ఆస్పత్రి, గోల్కొండ, నాంపల్లి,కాచిగూడ రైల్వే స్టేషన్లలో కనిపించే పావురాలు నేడు జనావాసాలపై మెట్రో లైన్లపై ప్రధాన రహదారులపై స్థావరాలను ఏర్పరచుకోగా దీనిని ఆసరాగా చేసుకొని కొందరు పావురాలచే వ్యాపారాలు చేస్తు జనాల ప్రాణాలతో చెలగాటం ఆడుచున్నారు. నగరం లోని యస్.అర్ నగర్ ప్రాంతంలో ఉదరకోశ వ్యాధులకు చికిత్సలు జరిపే చాతి ఆస్పత్రి సమీపంలోని మక్బరా ప్రక్కన ప్రధాన రహదారిపై పావురాలతో కొందరు వ్యాపారాలు చేయడంతో తీవ్ర దుర్గందంతో ఈ ప్రాంత మంతా రోగాలకు పుట్టినిల్లుగా మారింది. ఇక్కడ పావురాలకు సంబందించిన దాణ షాపులను ఏర్పాటు చేసుకొని వాహణ చోదకులు, పాధచారులను ఆకర్శించి పావురాల దాణను విక్రయిస్తు ఈ ప్రాంతానంతా అత్యంత ప్రమాధాకర వైరస్ లకు నిలయంగా మార్చుతున్నారు. ప్రతిరోజు రెండు క్వింటళ్ళ దాణ అమ్ముచున్నారంటే వీరి వ్యాపారం ఏ విధంగా నడుస్తుందో అర్థంచేసుకోవచ్చు. ఈ కారణంగా కొన్ని పావురాలు అధిక మేతతో ఎగరలేని స్థితిలో ప్రధాన రహదారిపై వెళ్ళే వాహణాల క్రింద పడి రోజుకు 2-5 వరకు పావురాలు చని పోతున్నాయి. ఇక పావురాలతో సంక్రమించే వైరస్ ప్రభావం, ఉదరకోశ వ్యాధుల పై అవగాహణలేని జనాలు చిన్న చిన్న పిల్లలతో పావురాల మద్య సందడి చేస్తుండడం ప్రమాధకరంగా మారింది. ఇదిలాఉండగా పైనుండే మెట్రోరైల్ ట్రాక్ ఉండడంతో పావురాల గుంపు మెట్రో రైల్ విద్యుత్ తీగలపై వాలడంతో మెట్రోరైల్ పాయిలెట్లకు తీవ్ర ఇబ్బందిగా మారింది. గతంలో ఈ విషయంపై ఎన్నో సార్లు దిన పత్రికలలో ప్రచురితం అయినను మ్యా మ్యాలకు అలవాటు పడిన జీఎచ్ఎంసీ సిబ్బందికి గాని ప్రభుత్వానికి కండ్లకు కనిపించలేదు, చెవికెక్కలేదు.

### పావురాల వల్ల సోకే ప్రమాదకర వ్యాధులు

మన ఇంటి దగ్గర, బడి, గుడి, రోడ్లు, ఇతర ప్రదేశాల్లో పావురాళ్ళకు ఆహారం అందిస్తున్నారా అయితే జాగ్రత్త. పావురాల వల్ల ఆనారోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంటుందని చాతి వైద్య నిపుణులు (పల్మోనాలజిస్టలు) సూచిస్తున్నారు. పావురాల రెట్టల వల్ల న్యుమోనిటిస్,లేదా తీవ్రమైన ఊపిరితిత్తుల సమస్యలు, ఎలర్జీ సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంటుందని, పావురాల వద్దకు వెళ్లొద్దని, వాటిని నివాస ప్రాంతాలకు దగ్గరకు రానివ్వొద్దని,పావురాలకు సంబంధిత హైపర్ సెన్సిటివ్ న్యూమోనియా పెరుగుతోందని, ఇప్పటికే ఊపిరితుత్తుల వ్యాధితో బాధపడుతున్నవారు ఈ వ్యాధికి గురయ్యే అవకాశాలు 60-65శాతం ఉన్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

పావురాల రెట్టలో ఉండే వైరస్ లు గాలిలో కలిసి పోగా ఆ గాలిని మనుషులు పీల్చుకున్నప్పుడు ఈ వైరస్ లు మానవుల శరీరంలోకి చేరి రోగ నిరోధక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుంది. దీంతో చాతిలో మంట, హైపర్ సెన్సిటివ్ న్యూమోసైటీస్ లక్షణాలకు దారితీస్తుంది. ఆతర్వాత దగ్గు, ఊపిరి ఆడక పోవడం, జ్వరం వంటి లక్షణాలతో తీవ్ర ఇబ్బందులకు గురవగలరని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

ఇన్ని అనర్థాలకు దారి తీసే పావురాలకు దూరంగా ఉండాలని వీటికి ఆహారం ఇవ్వడం మానేయడమే కాక అవి ఉన్న చోటికి వెళ్లకుండా ఉండటం ఉత్తమ మార్గమని అని వైద్యులు హెచ్చరిస్తున్నారు. యస్.ఆర్ నగర్ మక్బరా సమీపంలో పావురాలతో బిజినెస్ చేస్తు ప్రజల ప్రాణాలతో చలగాట ఆడుచున్న వారిపై కఠిన చర్యలు చేపట్టి పావురాల స్థావరాలను తొలగించి, మెట్రోరైల్ పైలట్లకు, ప్రజలకు, రక్షణ కల్పించాలని జనాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# మల్లన్న సేవలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

- శ్రీశైలం నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి పలువురు నాయకులు మరియు కార్యకర్తల పాల్గొనడం జరిగింది



శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)శ్రీశైల మల్లికార్జున స్వామి భ్రమరాంబ అమ్మవార్ల దర్శనార్థం నారా లోకేష్ కుటుంబసభ్యులతో శ్రీశైలం విచ్చేసిన సందర్భంగా ముందుగా ఆలయ మర్యాదల ప్రకారం శ్రీశైల దేవస్థానం ఏఈఓలు హరిదాసు, మోహన్, స్వాగతం పలకడం జరిగింది.అనంతరం స్వామి అమ్మ వార్ల ఆలయ రాజగోపురం ద్వారా ప్రత్యేక దర్శనం ద్వారా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుటుంబ సభ్యులు దర్శించుకోవడం జరిగింది. ప్రత్యేక దర్శనం అనంతరం ఆలయ సాంప్రదాయం ప్రకారం శేష వస్త్రాలు,లడ్డు ప్రసాదాలు, వేద పండితుల ఆశీర్వాదాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన వెంట సహాయ కార్య నిర్వహణ అధికారి లు మరియు వేద పండితులు పలువురు అధికారులు పాల్గొనడం జరిగింది.



# రాష్ట్ర ఐటీ శాఖమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో

# ఏడుగురు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ల చేరిక





మంథని( ప్రశ్న న్యూస్ )మంథని మున్సిపల్ పరిధిలోని బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన ఏడుగురు కౌన్సిలర్లను సాదరంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి, వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పిన ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేరిన వెంటనే వారు పెద్దపెల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ కి. మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ కి, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, లపై అవిశ్వాసము నోటీసులు ఇచ్చిన 9 మంది కౌన్సిలర్లు వీరిలో ఏడుగురు బి ఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు ఉండగా ఇద్దరు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఉన్నారు మంథని మున్సిపాలిటీ మొత్తంలో 13 మంది కౌన్సిలర్లు ఉండగా 11 మంది బి ఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ ఉండగా ఇద్దరు మాత్రమే కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ ఉన్నారు ఈరోజు ఏడుగురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరిలో సీపతి బానయ్య కుర్రు లింగయ్య వడ్లకొండ రవి గుండ విజయలక్ష్మి కొట్టే పద్మ వేముల లక్ష్మి నక్క నాగేంద్ర లు మంథని మున్సిపాలిటీని అభివృద్ధి పదంలో

నడిపించి ఆదర్శంగా తీర్చిదిద్దుతారనే నమ్మకంతో మేము మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరామని వారు ఆనందం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కు ఆశీర్వచనాలు అందించిన ఆచార్య ఆత్రేయ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ గా ప్రమాణస్వీకారం చేయబోతున్న సందర్భంగా ఎన్ ఎస్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ కి నారాయణగూడ లోని తన నివాసంలో ఆశీర్వాదాలు అందించిన పూజారులు ఆచార్య ఆత్రేయ, శ్రీనివాస్ చార్యులు, ఈ సందర్భంగా బల్మూరి వెంకట్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నమ్మకంతో నాకు అప్పగించిన బాధ్యతను నిర్వహిస్తానని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా పార్లమెంటు స్థానాలను కైవసం చేసుకుంటామని తెలిపారు.

# లొంగిపోయిన మావోయిస్టులు

- ములుగు ఎస్ పి ముందు లొంగిపోయిన సెక్షన్ కమాండర్ నుపభీమ అలియాస్ సంజు
- జన జీవన స్రవంతి లో కలవండి ప్రశాంతంగా జీవించండి
- లొంగిపోయిన మావోయిస్ట్స్ లకు అండగా ఉంటాం: ఎస్ పి. శబరిష్





ములుగు(ప్రశ్న న్యూస్) ప్రభుత్వం యొక్క సరెండర్-కమ్-రిహాబిలిటేషన్ పాలసీ భాగంగా, ప్రభుత్వ నిషేధిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ ఏ సెక్షన్ కమాండర్ భీమా అలియాస్ సంజు సన్ ఆఫ్ మంగయ్య, వయస్సు 25సం, బురుగుపాడు గ్రామం. చర్ల మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. అతని భార్య ముచ్చకి దుల్గో అలియాస్ సోనీ వైఫ్ ఆఫ్ నుపభీమ అలియాస్ సంజు. ఇద్దరు మావోయిస్ట్ పార్టీ సిద్ధాంతాలతో విసిగిపోయి. ఎస్ పి ములుగు శబరిష్ ఓ ఎస్ డి ములుగు అశోక్ కుమార్ సమక్షంలో ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి లొంగిపోయారు.నుపభీమ అలియాస్ సంజు చెర్ల మండలం బూర్గుపాడు గ్రామంలో కూలీగా పనిచేసేవాడు. ఆ క్రమంలో సోడి జోగా మిలిషియా కమాండర్.తన అమాయకత్వాన్ని ఉపయోగించుకుని 20సంవత్సరంలో నిషేధిత సిపిఐ (మావోయిస్ట్) పార్టీ విప్లవాత్మక సిద్ధాంతాలను వివరించి పార్టీలో చేరడానికి ప్రేరేపించాడు. నుప లక్మ పార్టీలో చేరి మొదట చెర్ల ప్రాంతంలో మిలీషియా సభ్యునిగా పనిచేశాడు. తరువాత సి.పి.ఐ మావోయిస్ట్ పార్టీ రెండవ సి ఆర్ సి కమాండర్ అన్నె సంతోష్ అలియాస్ సాగర్ చే విప్లవాత్మక జీవితాన్ని గడపడానికి ప్రేరేపించబడి మూడు సంవత్సరాలు పనిచేసి. నవంబర్ 2022లో కమాండర్/ ఏసిఎం గా పదోన్నతి పొందారు. అతని భార్య ముచ్చకి దుల్డో అలియాస్ సోనీ కూడా 2018 సంవత్సరంలో యుజి అయ్యారు. ఆమెకు కుటుంబ%శీ% లేనందున మావోయిస్ట్ పార్టీకి చెందిన రమేష్, జంగ్లా ఎల్ఒఎస్ బిజాపూర్ జిల్లా అను అతడు పార్టీ గురి ప్రేరణాత్మక మాటల కారణంగా, ఆమె 2018 సంవత్సరంలో పార్టీ సభ్యురాలిగా చేరారు.తర్వాత ఆమె రెండవ సిఎఫ్ కమాండర్ అన్నె సంతోష్ అలియాస్ సాగర్ నాయకత్వంలో రెండవ సిఆర్సి లో చేరారు. డిసెంబర్ 2022లో పీపీసీవాసీఎం పదోన్నతి పొందింది.మావోయిస్ట్ పార్టీని విడచి లొంగిపోవటానికి గల కారణాలను వారు వివరించారు తమసిద్ధాంతాలకు వ్యతిరేకంగా పార్టీలో జరుగుతున్న వివక్ష. వమావోయిస్ట్ ల అగ్రనేతలు తమ బట్టలు ఉతకమని బలవంతం చేయటం. వారి బ్యాగులను కూడా మోయమని చెప్పటం. అగ్రనేతలు కిందిస్థాయి కేడర్ సభ్యులకు అందించే ఆహారంలోనూ వివక్ష.పార్టీలోని మహిళా క్యాడర్ సభ్యులను లైంగికంగా వేధించడానికి అగ్రనేతలు అలవాటు పడటం వీటన్నింటికీ మించి ఆ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను తెలుసుకుని సాధారణ జీవితాన్ని గడపడానికి మావోయిస్టు పార్టీని వీడాలని నిర్ణయించుకున్నాము లొంగిపోవడం ద్వారా జనజీవనస్రవంతి లో చేరాలని నిర్ణయించుకున్నాము.మావోయిస్ట్ పార్టీలో ఉన్నప్పుడు పాల్గొన్న నేరముల వివరములు.బీజాపూర్ జిల్లా ఎల్మిడి పి. ఎస్ పరిధిలో బెచ్చిరాకు మడుగులో జరిగిన ఎదురుకాల్పుల సంఘటన ఫిబ్రవరి 2022లో బీజాపూర్ జిల్లాలోని బాసగూడ పిఎస్ పరిధిలో తిమ్మాపూర్-పుట్కేల్ దాడిలో ఇద్దరు పోలీసు సిబ్బంది మరణించిన సంఘటన.జాగురుగొండ ఏరియాలోకుండేడ్-జాగురుగొండదాడిలో ముగ్గురు పోలీసు సిబ్బంది మరణించిన సంఘటన.ఏప్రిల్ 2021లో జరిగినటెర్రామ్ దాడిలో 26 మంది పోలీసు సిబ్బంది మరణించిన సంఘటనలు.ఎస్పీ మాట్లాడుతూ నక్సల్స్ తమ సమస్యలను పరిష్కరించే సాకుతో అమాయక ప్రజలను ప్రభావితం చేసి దోపిడీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, వారిని తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారు. కావున సిపిఐ (మావోయిస్ట్) పార్టీ యొక్క హానికరమైన భావజాలానికి అమాయక ప్రజలు బలికాకూడదని మావోయిస్టు సిద్ధాంతంతో పనిచేస్తున్న సీపీఐ (మావోయిస్ట్) పార్టీకి చెందిన యూజీ క్యాడర్ లు అందరికీ ప్రభుత్వం యొక్క సరెండర్-కమ్- రిహాబిలిటేషన్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సమాజంలో ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికిజనజీవనస్రవంతిలో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి ములుగు అశోక్ కుమార్. డి ఎస్ పి ములుగు రవీందర్ పాల్గొన్నారు.

# త్రిపుర గవర్నర్‌ను సన్మానించిన దాసి నాగరాజు



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్ర సేనారెడ్డిని బుధవారం బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు దాసి నాగరాజు రంగారెడ్డి జిల్లా బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి క్రమశిక్షణ సంఘం సభ్యులు బోసుపల్లి ప్రతాప్ అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సన్మానం కార్యక్రమంలో దాసి నాగరాజు పాల్గొని మాట్లాడుతూ గవర్నర్ ఇంద్రసేనారెడ్డిని సన్మానిచడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాని, ఆయన రాజకీయ జీవితం అనేక మంది నాయకులకు ఆదర్శం అన్నారు. ఒక సామాన్య కార్యకర్తగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించి ఒక రాజ్యాంగ పదవిని పొంది త్రిపుర గవర్నర్‌గా నియమింపబడడం ఆయన యొక్క పార్టీ క్రమశిక్షణకు, మంచితనానికి, పని విషయంలో ఉన్న చిత్తశుద్ధికి ఒక గౌరవం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బూర నరసయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు నరసింహా రెడ్డి, లచ్చి రెడ్డి, ఎస్సీ మోర్చా నాయకులు కొండ్రు పురుషోత్తం, రమేష్, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ఆర్గనైజర్స్ జోసెఫ్, నరసయ్య, జిల్లా బిజెపి నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొని గవర్నర్ ఇంద్రసేనారెడ్డికి ఆత్మీయ సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉమ్మడి నల్గొండ జిల్లాలో పంచాయతీ పాలకవర్గాల సన్మానాలు

**నల్గోండ** ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1740 గ్రామ పంచాయతీల పాలకవర్గ గడువు ముగియడంతో పాలకవర్గంలో ఉన్న సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లకు గ్రామ పంచాయతీలకు చెందిన అధికారులు, సిబ్బంది వీడుకోలు సమావేశాలు ఏర్పాటు చేశారు.దేవరకొండ మండలం మర్రిచెట్టు తండాలో గ్రామపంచాయతీ సభ్యుల ఆత్మీయ సన్మా కార్యక్రమ నిర్వహించారు. మర్రి చెట్టు తండా సర్పంచ్, జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత నేనావత్ శ్రీను నాయక్, ఉపసర్పంచ్ శ్రీను, మరియు వార్డు సభ్యులవివిధ పార్టీల నాయకులు, గ్రామస్థులు శాలువాలతో, మెమెంటోలతో ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు.మర్రిచెట్టు తండాను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో పాటు జాతీయ స్థాయిలో తండా పేరును నిలిపినందుకు సర్పంచ్ శ్రీను నాయక్ ను గ్రామస్థులు ప్రశంసలతో కొనియాడారు. గ్రామంలో అన్ని రకాల మౌలిక వసతులు, రోడ్లు, మురికి కాలువలు, వీధి దీపాలు, నీటి వసతి తో చెట్ల పెంపకం, అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు సర్పంచ్ శ్రీనునాయక్ పేర్కొన్నారు.

## మావోయిస్టు దంపతుల లొంగుబాటు

**ములుగు** ములుగు జిల్లాలో నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు సభ్యులు పోలీసులకు లొంగిపోయారు. నుప బీమా అలియాస్ సంజు, అతని భార్య ముచ్చకి దుల్గో అలియాస్ సోనీ లు మావోయిస్టు సిద్ధాంతాలకు విసిగిపోయి లొంగిపోయినట్టు ఎస్పీ శబరీష్ చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టు దంపతులకు చెక్కులు అందజేసారు.

## కేయూలో ఫార్మసీ విద్యార్థుల అందోళన

**హనుమకొండ** కాకతీయ యూనివర్సిటీలో ఫార్మసీ విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఎగ్జామినేషన్ బ్రాంచ్ గేటు ముందు బైఠాయించారు. డిటెన్షన్ ను ఎత్తివేయాలని విద్యార్థులు ఆందోళనకు దిగారు. పీసీఐ రూల్స్ ప్రకారం 4 సప్లీలు నిర్వహించ నిర్వహించకుండా డి టెన్షన్ కొనసాగించడం విద్యను కోల్పోతున్నామని ఫార్మసీ విద్యార్థులు అంటున్నారు. సప్లి విధానాన్ని కొనసాగించాలని విద్యార్థుల డిమాండ్ చేసారు. డౌన్ డౌన్ వీసీ అంటూ నినాదాలు చేసారు.

## టీడీపీ నేత బుద్దా వెంకన్న బల ప్రదర్శన

**అమరావతి** విజయవాడ వెస్ట్ సెగ్మెంట్లో టీడీపీ నేత బుద్దా వెంకన్న బల ప్రదర్శన చేసారు. టిక్కెట్ టీడీపీకి కేటాయించి.. తనకు టిక్కెట్ ఇవ్వాలని దుర్గమ్మ గుడి వరకు ర్యాలీ నిర్వహించారు. విజయవాడ పశ్చిమం కాకుంటే అనకాపల్లి ఎంపీ స్థానమైనా కేటాయించాలని చంద్రబాబుకు వినతి చేసారు. చంద్రబాబు ఇచ్చే దరఖాస్తును అమ్మవారి ఎదుట ఉంచి ఆశీర్వాదాలు కోరారు. ర్యాలీ సందర్భంగా బుద్దా ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు.

బుద్దా వెంకన్న మాట్లాడుతూ చంద్రబాబు నాకు దైవ సమానులు. చంద్రబాబుకిచ్చే అప్లికేషన్ ముందుగా కనకదుర్గమ్మకు ఇచ్చాను. విజయవాడ వెస్ట్ లేదా అనకాపల్లి ఎంపీగా నాకు అవకాశం ఇవ్వాలని అప్లికేషన్ ఇచ్చాను. చంద్రబాబు ఏ నిర్ణయం తీసుకున్నా శిరసావహిస్తానని అన్నారు.సీటు రాలేదని మా పార్టీ వాళ్ళెవరైనా సరే చంద్రబాబును విమర్శిస్తే తాట తీస్తాను. నాకు టిక్కెట్ కేటాయించాలని చంద్రబాబు – పవన్ కళ్యాణ్ ఇద్దర్నీ కోరుతున్నాను. ప్రాణాలకు తెగించి టీడీపీ కోసం పోరాడుతున్నాను. ఎన్నికల్లో నిలబడటానికి నాకు అన్ని అర్హతలు ఉన్నాయి. కేశినేని నాని అనే కుక్కకు బుద్ధి చెప్పాలని ర్యాలీగా వచ్చాను. కేశినేని నాని వాపును చూసి బలుపు అనుకుంటున్నాడు. నేను అప్లికేషన్ పెట్టడానికి వస్తేనే భారీగా కేడర్ వచ్చారు. చంద్రబాబు – పవన్ గురించి చెడుగా మాట్లాడే కుక్కల తాట తీస్తాను.దమ్ముంటే రండి...మీరో మేమో చూసుకుందామని అన్నారు.

## ట్రాక్టర్ పల్టీ..డ్రైవర్ క్షేమం

**విజయవాడ** చల్లపల్లిలోని నడకుదురు రోడ్డులో చెరకు ట్రాక్టర్ పల్టీ కొట్టింది. గురువారం నడకుదురు వైపు నుంచి వస్తున్న ట్రాక్టర్ రోడ్డుపై ఉన్న భారీ గోతుల్లో అదుపు తప్పి ట్రక్కు పక్కకు బోదులోకి ఒరిగిపోయింది. నడకుదురు నుంచిచల్లపల్లి మండలం లక్ష్మీపురంలో ఉన్న కెసిపి షుగర్స్ చెరుకు ఫ్యాక్టరీ డంపింగ్ యార్డ్ కు చెరకు తరలిస్తున్న ట్రాక్టర్ ఈ ప్రమాదానికి గురైంది. అదృష్టవశాత్తు పక్కన ఇతర ద్విచక్ర వాహనదారులు ఎవరూ లేకపోవడంతోపెద్ద ప్రమాదం తప్పింది. చల్లపల్లి – నడకుదురు ప్రధాన రహదారిపై చల్లపల్లి వద్ద ఏర్పడి ఉన్న అత్యంత భారీ, ప్రమాదకర గోతుల కారణంగా నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా గోతులు పూడ్చాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

## హైస్కూల్ గ్రౌండ్‌లో పాము కలకలం

**కోనసీమ** మామిడికుదురు మండలం మొగలికుదురు హై స్కూల్ గ్రౌండ్ లో ఆరడుగుల త్రాచు పాము హల్చల్ చేసింది. భయభ్రాంతులకు గురైన స్థానికులు స్నేక్ క్యాచర్ దుర్గారావు సమాచారం ఇచ్చారు. దుర్గారావు దాహంతోఉన్న పాముకు గ్లాసుతో మంచినీళ్లు పట్టించు పట్టించి నిర్మానుష ప్రదేశంలో వదిలేసాడు. పాము పడగ విప్పినప్పుడు కృష్ణ పాదాల కింద నీలపు రంగులో తలతల మెరుస్తుండడంతో ఇంతకు ముందు ఎప్పుడుఇటువంటి త్రాచుపామును చూసి ఉండలేదని స్థానికులు ఆశ్చర్యానికి లోనవుతున్నారు. మీ చుట్టుపక్కల మీ ఇళ్లలోకి పాములు చేరినప్పుడు నాకు సమాచారం ఇవ్వాలని మీ వద్ద ఎటువంటి డబ్బులు ఆశించనిపాముని ఫ్రీగానే పట్టుకుని నిర్మానుష ప్రదేశంలో వదిలి వేస్తానని దయచేసి ఎవరు విషసర్పాలను చంపకూడదని దుర్గారావు కోరాడు.

## శ్రీవారి సేవలో పలువురు సినీ రాజకీయ ప్రముఖులు

**తిరుమల** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. సినీనటి జయలలిత, తెలంగాణ ఎమ్మెల్యే లు ఆదినారాయణ, తెలంగాణ ఃఖీా నేత రోహిత్, తెలంగాణ ఎలక్షన్ కమిషనర్ పార్థసారథి, తిరపతి ఎంపీ గురుమూర్తి దర్శించుకున్నారు. రాత్రి తిరుమల వెళ్లిన ఈ ప్రముఖులు ఇవాళ స్వామి వారికి జరిగే నైవేద్యం విజయం సమయంలో ఆలయం లోకి వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు.

## ఈ నెల 5న కుప్పంలో సీఎం జగన్ పర్యటన

కుప్పం కుప్పం నియోజకవర్గం, రామకుప్పం మండలంలోని రాజుపేట మరియు వర్తికుప్పం ప్రాంతాల్లో సీఎం జగన్ పర్యటన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పరిశీలించారు. సీఎం జగన్ పర్యటన నేపథ్యంలో వైసీపీ శ్రేణులు చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. వి.కోట జడ్పీ బంగ్లాలో 5వ తారీకున ముఖ్యమంత్రి జగన్ ప్రారంభించునున్న హంద్రీనీవా జలాల ప్రాజెక్ట్ మ్యాప్ ను అధికారులు పరిశీలించారు. అనంతరం రామకుప్పం వెళ్లిన అధికారులు, వి.కోట, రామకుప్పం సరిహద్దులో ఉన్న హంద్రీ నీవా కాలువను పరిశీలించారు.

## హనుమాన్ దేవాలయం పై నుంచి స్టీల్ బ్రిడ్జి నిర్మాణం చేపడితే ప్రాణాలైన అర్పిస్తాం

**– బిజెపి కార్పొరేటర్లు...**

**– కొత్తకాపు అరుణ, ఆలే భాగ్యలక్ష్మి, శ్వేత, భాగ్యలక్ష్మి**

**హైదరాబాద్** సైదాబాద్ హనుమాన్ దేవాలయం నుంచి వెళ్లే స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులను ఆపాలని జీహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ కు బిజెపి కార్పొరేటర్లు వినతి పత్రం అందజేశారు. చంచల్గూడ నుంచి సంతోష్ నగర్ మార్గంలో జీహెచ్ఎంసి అధికారులు స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులను చేపట్టిన విషయం తెలిసిందే.

కానీ సైదాబాద్ హనుమాన్ దేవాలయం పై నుంచి స్టీల్ బ్రిడ్జి వెళ్లడంతో హిందూ మనోభావాలు దెబ్బతింటున్నాయి. ఈ మేరకు రం సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రెడ్డి, గౌలిపురా కార్పొరేటర్ అలె భాగ్యలక్ష్మి, ఐ ఎస్ సదన్ కార్పొరేటర్ శ్వేతా మధుకర్ రెడ్డి, మూసారాం బాగ్ కార్పొరేటర్ భాగ్యలక్ష్మి మధుసూదన్ రెడ్డిలు గురువారం కమిషనర్ రోనాల్డ్ రోస్కు వినతి పత్రం అందజేశారు. అనంతరం కార్పొరేటర్లు మాట్లాడుతూ....స్టీల్ బ్రిడ్జి హనుమాన్ దేవాలయం పై వెళ్లడం అపచారమన్నారు. అత్యంత పురాతనమైన దేవలయమని శివుడు, గణనాథుడు, నవగ్రహాలు ఉన్నాయని...వాటి పై నుంచి ఫ్లై ఓవర్ వెళ్లడం మంచిది కాదన్నారు. జీహెచ్ఎంసి కమిషనర్ సానుకూలంగా స్పదించారని...ఎస్ఆర్డిపి ప్రాజెక్ట్ అధికారులతో మాట్లాడారని తెలిపారు. ఫ్లై ఓవర్ నిర్మాణ పనుల వివరాలు తెప్పించుకుని న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఒకవేళ దేవాలయం పై నుంచి వెళ్లే స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులను ఆపకపోతే ప్రాణాలైన అర్పిస్తామని కార్పొరేటర్లు తెలిపారు.

## అత్యధిక మెజారిటీలో అనిల్‌ను గెలిపించుకుంటాం

**పల్నాడు** పల్నాడు జిల్లా నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. గోపిరెడ్డి మాట్లాడుతూ నరసరావుపేట వైసీపీ యంపీ అభ్యర్థిగా అనిల్ కుమార్ యాదవ్ ని అధిష్టానం ప్రకటించడం శుభపరిణామం. అందరి ఆమోదంతోనే అనిల్ కుమార్ పేరు ప్రకటించారు. సీఎం జగన్మోహన్ రెడ్డికి నమ్మిన బంటులా అనిల్ కి పేరు. బీసీ అభ్యర్థిని నిలబెట్టడం ఒక చారిత్రాత్మక నిర్ణయం. బీసీలకు వైసీపీ పార్టీ ఎప్పుడూ పెద్ద పీట వేస్తుందని అన్నారు. అందరం కలిసి అత్యధిక మెజారిటీతో అనిల్ ని గెలిపించుకుంటాం. చంద్రబాబు బీసీలకు న్యాయం చేస్తామని కేవలం మాటల్లోనే చెబుతాడు. కానీ ఆచరణలో చూస్తే కేవలం డబ్బు ఉన్న వాళ్ళకి మాత్రమే సీటు ఇస్తాడు. రాబోయే అసెంబ్లీ సమావేశాల తర్వాత అనిల్ కుమార్ యాదవ్ ని నరసరావుపేటకి పెద్ద ఎత్తున స్వాగతం పలికి తీసుకొస్తామని అన్నారు.

## ఏనుగుల గుంపు భీభత్సం.. పంట పొలాలు ధ్వంసం

**చిత్తూరు :** చిత్తూరు జిల్లా సోమల మండలం చెన్నపట్నం వద్ద పంటపొలాలపై ఏనుగుల గుంపు స్వైర విహారం చేశాయి. గజరాజులు గుంపు చెరుకు,అరటి చెట్లలను తొక్కి నాశనం చేశాయి. చేతికొచ్చిన పంటను ఏనుగులు తొక్కి నాశనం చేయడంతో రైతులు అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఎన్నోసార్లు వంట పొలాలపై ఏనుగుల గుంపు రావడం పంట పొలాలను నాశనం చేయడం జరుగుతున్నప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. ఇకనైనా అటవీశాఖ అధికారులు పంటల పొలాలను ఏనుగుల భారీ నుండి కాపాడాలని రైతుల కోరారు.

## నిజం గెలవాలి..

**– నారా భువనేశ్వరి**



**నెల్లూరు** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును జీర్ణించుకోలేక అసువులు బాసిన బాధిత కుటుంబాలను నార భువనేశ్వరి పరామర్శిస్తున్నారు. నెల్లూరు జిల్లా కొండాపురం మండలం కొమ్మి గ్రామంలో చంద్రబాబు అరెస్టు పై సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలకు కలత చెంది భోజనము తీసుకోక అనారోగ్యం పాలై మృతి చెందిన తాటిపర్తి సుధాకర్ కుటుంబాన్ని నారా భువనేశ్వరి పరామర్శించారు. బాధిత కుటుంబానికి మూడు లక్షల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. నారా భువనేశ్వరుని చూసేందుకు పెద్ద ఎత్తున మహిళలు కొమ్మి గ్రామానికి తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు, ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ,టిడిపి నాయకులు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లన్న సేవలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దంపతులు



**శ్రీశైలం** శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవారిని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బ్రాహ్మణి దంపతులు దర్శించుకున్నారు. శ్రీశైలం దర్శన పర్యటనలో భాగంగా ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా హైదరాబాదు నుంచి సుండిపెంట హెలిప్యాడ్ కు చేరుకున్నారు. దర్శనార్థం సుండిపెంటకు చేరుకున్న నారా లోకేష్ దంపతులకు నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం మాజీ టిడిపి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి,భూమా అఖిల ప్రియ,భూమా బ్రహ్మానందరెడ్డి, మాజీమంత్రి ఎన్ ఎం డి ఫారుక్ ఏవి సుబ్బారెడ్డి,కార్యకర్తలు,నాయకులు ఘనస్వాగతం పలికారు. సుండిపెంట హైలిప్యాడ్ నుండి ప్రత్యేక కాన్వాయ్ ద్వారా రోడ్డు మార్గంలో మొదటగా శ్రీసాక్షిగణపతిస్వామిని దర్శించుకొని అనంతరం శ్రీశైలం చేరుకున్నారు.

దర్శనార్థం శ్రీశైలం ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, బ్రాహ్మణి దంపతులకు ఆలయ మర్యాదలను అనుసరించి ఆలయ అర్చకస్వాములు ఏఈవో హరిదాస్,అధికారులు స్వాగతం పలికారు అనంతరం ధ్వజ స్తంభానికి నమస్కరించి శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవారిని దర్శించుకుని మల్లికార్జునస్వామికి రుద్రాభిషేకం,అమ్మవారికి కుంకుమార్చన తో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి ఆశీర్వచన మండపంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బ్రహ్మిని దంపతులకు అర్చకస్వాములు,వేదపండితులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ అధికారులు శ్రీ స్వామి అమ్మవార్ల ప్రసాదాలు స్వామి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు.

## అంగన్వాడీ టీచర్,ఆయా పోస్టులకి భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ...

**తుగ్గలి** పత్తికొండ ప్రాజెక్ట్ పరిధిలోని మహిళా శిశు సంక్షేమ శాఖలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్,ఆయా పోస్టుల భర్తీ చేయడానికి ప్రభుత్వం నుంచి అనుమతి మంజూరైనదని పత్తికొండ మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సావిత్రమ్మ విలేకరులకు తెలిపారు.తుగ్గలి,పత్తికొండ మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ ఆయా పోస్టులకి ఈనెల ఏడవ తేదీ సాయంత్రం 5 గంటల లోపల తమ విద్యా అర్హతలు కుల నిర్ధారణ సర్టిఫికెట్లను అప్లికేషన్ తో జతపరిచి 7వ తేదీ సాయంత్రం 5 గంటల లోపల తమ కార్యాలయంలో అందజేయాలని ఆమె రెండు మండలాల్లోని ఆయా గ్రామ ప్రజలకు తెలియజేయడమైనది. పత్తికొండ మండలంలోని బుగ్గ తాండాలో మినీ అంగన్వాడి టీచర్ ఎస్టి కి కేటాయించడం జరిగిందని,పత్తికొండ పట్టణంలోని తొమ్మిదవ అంగన్వాడి సెంటర్ ఆయా పోస్టును ఈడబ్ల్యూఎస్ కి కేటాయించడం జరిగినదని, అటికలగుండులోని ఒకటవ అంగన్వాడి సెంటర్ ఆయా పోస్టును ఓసీకి కేటాయించడం జరిగినదని,తుగ్గలి మండలం బొందిమడుగుల గ్రామంలో అంగన్వాడీ టీచర్ పోస్టును ఓసి కేటాయించడం జరిగిందని, శభాష్ పురం గ్రామంలో ఉన్న ఆయా పోస్టును ఓసీకి కేటాయించడం జరిగినదని,జి జి రాళ్ల గ్రామంలో ఉన్న ఆయా పోస్టు బి.సి.బి కి కేటాయించడం జరిగినదని,జొన్నగిరి గ్రామంలో నాలుగవ అంగన్వాడి సెంటర్ ఆయా పోస్టును ఎస్సీ కి కేటాయించడం జరిగినదని,జొన్నగిరి తండా ఆయా పోస్టును ఓసీకి కేటాయించడం మైనదని ఆమె విలేకరులకు తెలిపారు.ఈ పోస్టులకి అప్లై చేసుకున్న మహిళలు టీచర్ పోస్ట్ కి పదవ తరగతి ఉత్తీర్ణులై 21సంవత్సరం నుంచి 35 సంవత్సరాల ఉండాలని,ఆయా పోస్ట్ లకు 21 నుండి 35సంవత్సరాలు ఉండాలని అయితే ఏడవ తరగతి చదివి ఉండాలని ఆయా గ్రామ కోడలై ఆ గ్రామ వివాహిత ఉండాలని ఆమె తెలియజేశారు.

## నాలుగురోజుల పాటు వలలో నాగుపాము

**– స్థానికుల చోరవతో విముక్తి**



**జగిత్యాల** ఓ నాగుపాము వలలో చిక్కుకుంది. బయటకు వెళ్లేందుకు ఎన్నో రకాల ప్రయత్నాలు చేసింది. కానీ వల చుట్టు చుట్టుకోవటంతో బయటకు వెళ్లటానికి వీలులేకా నరకయాతన పడింది. నాలుగురోజులు వల వలయంలో చిక్కుకున్న నాగుపాముకు స్థానికులు విముక్తి కలిగించారు. జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామ శివారులో నాలుగు రోజుల క్రితం ఓ నాగుపాము అడవిలో తిరుగుతున్న క్రమంలో గంగపుత్రులు పంట పొలాల చుట్టు పెట్టిన వలలో చిక్కుకుంది. తలనుండి తోక వరకు పాముకు వల చుట్టుకోవటంతో బయటకు వెళ్లేందుకు ఎంత ప్రయత్నించినా లాభం లేకపోయింది. మూడు రోజుల క్రితం అటుగా వెళు తున్న కటుకం రాము అనే వ్యక్తి పామును చూసాడు. తనకు తానే వెళ్లిపోతుందని అనుకున్నాడు. కానీ నాలుగు రోజులు గడిచినా పాము అదే వలలో వుండిపోవడం, బయటకు వచ్చేందుకు ప్రయత్నం చెయ్యడం చూసి ఎలాగైన పామును కాపాడాలనుకున్నాడు. ఇతరుల సాయంతో కత్తెరతో చేపలు పట్టె వలను కత్తిరించి జాగ్రత్తగా పామును బయటకు తీసారు. ఆ తర్వాత అడవిలోకి వదిలేసారు. నాలుగు రోజులపాటు నరకయాతన అనుభవించిన నాగుపాము బతుకుజీవుడా అంటు బుసలు కొడుతూ వెళ్లిపోయింది.

## టీడీపీ ఆఫీసులో మంత్రి పొంగులేటి

**ఖమ్మం** జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వచ్చారు. మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మార్పు కావాలని రాజకీయంగా తెలుగుదేశం పార్టీకి ఏమీ లాభం లేకపోయినా ప్రజల అభీష్టం మేరకు మాకు మద్దతు తెలిపారు. రాష్ట్రంలో 119 నియోజకవర్గాల్లో తెలుగు తమ్ముళ్లు పూర్తి మద్దతు తెలిపారు. తెలంగాణ ప్రజలు ఏది కావాలనుకుంటున్నారో అది నెరవేరింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది నియోజకవర్గాల్లో ఎక్కడైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదమర్చి నిద్రపోయారేమో కానీ.. తెలుగు తమ్ముళ్లు మాత్రం ఎక్కడా నిద్రపోలేదు. దాని ఫలితం గత ప్రభుత్వ అహంకారాన్ని పూరిత నిర్ణయాలకి చరమగీతం పాడామని అన్నారు. జాతీయ నాయకులు పెద్దలు నారా చంద్రబాబు నాయుడు కు లోకేష్ బాబు కు తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యవర్గ సభ్యులు తెలుగు తమ్ముళ్లకు నా తరపున కాంగ్రెస్ పార్టీ తరపున మనస్ఫూర్తిగా అభినందనలు కృతజ్ఞతలు. వారు చేసిన సహకారాన్ని కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ మర్చిపోదు. మీరు వేరు కాంగ్రెస్ పార్టీ వేరు కాదు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న మీరు చేసిన సహాయాన్ని ఎప్పటికీ మర్చిపోము. భవిష్యత్ రాజకీయాల్లో మనందరం కలిసి ప్రయాణం చేద్దామని అన్నారు.

## భారీగా మారుతున్న అధికారులు

**విజయవాడ :** అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ... ప్రభుత్వం బదిలీల ప్రక్రియను వేగవంతం చేసింది. రెండ్రోజుల క్రితం భారీగా ఐఏఎస్ బదిలీ చేసిన సర్కార్... రికార్డు స్థాయిలో 710 మంది తహసీల్దార్లకు స్థానచలనం కల్పించింది. మొత్తం 710 మంది ఎమ్మార్వోలు బదిలీ అయ్యారు. జోన్-1లో 137 మంది, జోన్-2లో 170, జోన్-3లో 154, జోన్-4లో 249 మంది ఎమ్మార్వోలను బదిలీ చేస్తూ సీసీఎల్ఏ ఉత్తర్వులు జారీ చేసింది. ఐపీఎస్‌ల పోస్టింగ్‌లు, బదిలీల్లో మార్పులు8 మంది సీనియర్ ఐపీఎస్‌ల పోస్టింగ్‌లు, బదిలీల్లో మార్పులు చేసింది. శాంతిభద్రతల అదనపు డీజీగా శంఖబ్రత బాగ్చీ, విజయవాడ పోలీస్ కమిషనరేట్‌లో శాంతిభద్రతల డీసీపీగా కృష్ణకాంత్, సీఐడీ ఎస్పీగా గంగాధర్‌రావును నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఆనందరెడ్డి ఇంటెలిజెన్స్ విభాగానికి బదిలీ అయ్యారు. పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్ రాజశేఖర్‌బాబుకు కోస్టల్ సెక్యూరిటీ ఐజీగా అదనపు బాధ్యతలు అప్పగించింది. మంగళగిరి ఆరో బెటాలియన్ కమాండెంట్‌గా వి.రత్న, అనంతపురం 14వ బెటాలియన్ కమాండెంట్‌గా అమిత్ బర్దార్ నియమితులయ్యారు. కాకినాడ ఎస్పీ సతీష్ కుమార్‌కు కాకినాడ ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. రెండ్రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ లో భారీగా ఐపీఎస్ లు బదిలీ చేసింది ప్రభుత్వం. రైల్వే పోలీస్ అదనపు డీజీగా కుమార్ విశ్వజిత్ ను నియమించింది. ఎస్ఎల్పీఆర్బీ ఛైర్మన్ గా ఉన్న అతుల్ సింగ్...ఏపీఎస్పీ అడిషనల్ డీజీగా నియమించారు. సీఐడీ విభాగం ఐజీగా ఉన్న సీహెచ్ శ్రీకాంత్...అక్టోపస్ కు బదిలీ అయ్యారు. రోడ్ సేఫ్టీ అథారిటీ ఐజీగా అదనపు బాధ్యతలు అప్పగించింది. ఇప్పటి వరకు అక్కడ విధులు నిర్వర్తిస్తున్న ఎస్వీ రాజశేఖర్ బాబును ఎస్ఎల్పీఆర్బీ ఛైర్మన్ గా ప్రభుత్వం బదిలీ చేసింది. హోం గార్డ్స్ ఐజీగా అదనపు బాధ్యతలు ఇచ్చింది. ఇంటెలిజెన్స్ ఐజీ ఉన్న కొల్లి రఘురామిరెడ్డిని విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ ఐజీగా నియమించింది. అంతేకాకుండా డ్రగ్స్ డైరెక్టర్ గా అదనపు బాధ్యతలు అప్పగించింది. సర్వశ్రేష్ఠ త్రిపాఠికి సీఐడీ బాధ్యతలు అప్పగించింది. విశాఖపట్నం డీఐజీ హరిక్రిష్ణను పోలీసుసిబ్బంది వ్యవహారాల ఐజీగా నియమించింది. టెక్నికల్ సర్వీసెస్ ఐజీగా అదనపు బాధ్యతలు ఇచ్చింది. విశాఖపట్నం శాంతిభద్రతల డీసీపీగా సీహెచ్ మణికంత, ఏపీఎస్పీ ఐదో బెటాలియన్ కమాండెంట్ గా అధిరాజ్ సింగ్ రాణా, కాకినాడ మూడో బెటాలియన్ కమాండెంట్ గా క్రిష్ణకాంత్ పటేల్, గుంటూరు ఎస్పీగా తుషార్, జగ్గయ్యపేట డీసీపీగా కె శ్రీనివాసరావు, రంపచోడవరం ఏఎస్పీగా కె ధీరజ్, పాడేరు ఏఎస్పీగా ఏ జగదీశ్, విజయవాడ డీసీపీగా ఆనంద్ రెడ్డిలను నియమించింది. రెండు మూడు నెలల్లో లోక్‌సభ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలు జరగనుండటంతో కేంద్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఉన్నతాధికారుల బదిలీలు, పోస్టింగులపై మార్గదర్శకాలు గతంలోనే జారీ చేసింది. ఎన్నికలతో సంబంధమున్న అధికారులు సొంత జిల్లాలో ఉండకూడదని, దీర్ఘకాలంగా ఒకేచోట ఉన్నవారు ఎన్నికల విధుల్లో పాల్గొనకూడదని ఆదేశాలు ఇచ్చింది. దీంతో ప్రభుత్వం...డెడ్ లైన్ చివరి రోజు 710 తహసీల్దార్లను బదిలీ చేసింది.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధుడికి తీవ్ర గాయాలు

**హైదరాబాద్** ఐఎస్ సదన్ చౌరస్తా లో మిధాని డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధుడికి తీవ్ర గాయాలపాలైన ఘటన చోటుచేసుకుంది. మిధాని డిపోకు చెందిన బస్సు సంతోష్ నగర్ కు వెళ్తున్న క్రమంలో ప్రమాదం చోటుచేసుకుంది. బస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని వైద్య చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది.

## హాస్టల్ విద్యార్థులకు, స్థానికులకు ఘర్షణ

**హైదరాబాద్** ఐ ఎస్ సదన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వాణి నగర్ లో ప్రైవేట్ హాస్టల్ విద్యార్థుల కు స్థానిక యువకుల మధ్య ఘర్షణతో బుధవారం అర్ధరాత్రి తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు యువకులకు గాయాలయ్యాయి. చికిత్స కోసం పోలీసులు ఆసుపత్రికి తరలించారు..వాణి నగర్ లో గత కొంతకాలంగా మహిళ.మేన్స్ ప్రైవేట్ హాస్టళ్లు నిర్వహిస్తున్నారు. కొందరు విద్యార్థులు రోడ్లపై కూర్చొని స్థానికులకు ఇబ్బందులకు గురి చేయడంతో వివాదానికి దారి తీసింది. ఈ క్రమంలో హాస్టల్ విద్యార్థులను కాలనీ యువకుడు నిలదయడంతో గొడవకు దారి తీసింది.యువకునిపై విద్యార్థులు దాడి చేశారు.విషయం తెలుసుకున్న స్థానిక యువకులు అక్కడకు చేరుకుని పరస్పరం దాడులు చేసుకున్నారు.సమాచారం అందుకున్న ఐ ఎస్ సదన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితి ని నియత్రించారు. దాడి లో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## శివాజీ జయంతి రోజు సెలవు దినంగా ప్రకటించాలి

**హైదరాబాద్** చత్రపతి శివాజీ జయంతి ఫిబ్రవరి 19వ తేదీని జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ డిమాండ్ చేసింది. అది జయంతిని హిందూ స్వరాజ్ అభినయ దివాసుగా ప్రకటించాలని ఆ సమస్త వ్యవస్థాపకులు చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సోమాజిగూడ లోని ఏర్పాటుచేసిన సమావేశంలో పోస్టర్ను ఆవిష్కరించారు. శివాజీ జయంతి రోజున అన్ని శివాలయంలోనూ శివాజీ ఫోటోలు ప్రదర్శించి శివాజిప్ప గీతాన్ని ఆలపించాలని కోరారు

## మల్కాజిగిరిలో బంగారం చీటింగ్

**మేడ్చల్** మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో చీటింగ్ కేసు నమోదయింది. తక్కువ ధరకు బంగారు ఆభరణాలు ఇస్తామని మహిళను గుర్తు తెలియని వ్యక్తులు బురిడీ కొట్టించారు. బాధితురాలు తక్కువ ధరకు వస్తున్నాయని ఆశపడి లక్ష 40వేలు నగదు చెల్లించి ఆభరణాలు కొన్నది. తరువాత బంగారు షాప్ లో చూపిస్తే రాగి ఆభరణాలుగా తేలడంతో మల్కాజిగిరి పోలీసులకు ఫిర్యాదు చేసింది. మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని హనుమాన్ పెట్ లో ఘటన జరిగింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు మల్కాజిగిరి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్..

**న్యూ ఢిల్లీ :** ఎన్నికల ఏడాది సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మధ్యతరగతి వర్గాలపై వరాల జల్లు కురిపించారు. దేశంలో సౌరశక్తిని ప్రోత్సహిస్తామని చెప్పిన ఆమె.. ఖరీదుగా మారిన విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు వెల్లడించారు. దేశంలోని కోటి ఇళ్లకు సోలార్ సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. అంతే కాకుండా ప్రతి నెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని స్పష్టం చేశారు. రూఫ్ టాప్ సోలార్ పథకం కింద లబ్ధిదారులకు ఈ మేరకు సహాయం చేస్తామని ప్రకటించారు. దేశంలో విద్యుత్ సమస్యను ఎదుర్కోవడానికి ఇది చాలా సహాయపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పథకం ద్వారా గృహ వినియోగదారులకు ఏటా రూ. 15వేల నుంచి రూ.18 వేల వరకు ఆదా అవుతుందని నిర్మలా సీతారామన్ తెలిపారు.

దేశంలో మరిన్ని వైద్య కళాశాలలకు అనుమతి ఇస్తున్నామని కేంద్ర మంత్రి తెలిపారు. ఆశా వర్కర్లందరికీ ఆయుష్మాన్ భారత్ అమలు చేస్తామని హామీ ఇచ్చారు. పశ్చిమ ఆసియా కారిడార్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థకి గేమ్ ఛేంజర్‌గా మారిందని నిర్మలా సీతారామన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్లు బాగా పెరుగుతున్నాయి. కానీ భారత్ లో మాత్రం ద్రవ్యోల్బణం పెరుగుదలను కట్టడి చేశామని స్పష్టం చేశారు.వచ్చే ఐదేళ్లలో 2 కోట్ల ఇళు మంజూరు చేస్తాం. స్కిల్ ఇండియా మిషన్ 1.4 కోట్ల మంది యువతకు శిక్షణ ఇచ్చింది. 54 లక్షల మంది యువతకు నైపుణ్యం కల్పించింది. 3 వేల కొత్త ఐటీఐలను స్థాపించింది. పెద్ద సంఖ్యలో సంస్థాగత ఉన్నత విద్యాసంస్థలతో పాటు 390 విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేశాం. వచ్చే ఐదేళ్ల కాలం అభివృద్ధికి మారుపేరుగా భారత్ మారుతుంది.

# సురేంద్ర మోహన్ బెనర్జీని పరామర్శించిన ఎమ్మెల్యే వంశీ

**- హనుమాన్ జంక్షన్**



**ఫిబ్రవరి 1 :** గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ గురువారం బాపుల పాడు మండలంలో పర్యటించి పలువురిని పరామర్శించారు. వీరవల్లి గ్రామ ప్రముఖులు, సొసైటీ అధ్యక్షులు గా పనిచేసిన లంక బాబు సురేంద్ర మోహన్ బెనర్జీ సతీమణి జానకీ రత్నం డిసెంబర్ 26 న మరణించారు. ఎమ్మెల్యే వంశీ సురేంద్ర బాబు ను గురువారం పరామర్శించారు. ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె మరణం తీరని లోటని అన్నారు. ఎమ్మెల్యే వంశీ తో పాటు ఒలుపల్లి రంగా రావు, గూడపాటి సుధాకర్. రాయి గోపాలకృష్ణ, మోర్ల ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# గూడెం" నుంచి సిద్ధానికి సన్నద్ధం

**- శ్రేణులతో సమీక్షించిన డిప్యూటీ సీఎం కొట్టు**



**తాడేపల్లిగూడెం** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సమర శంఖారావం పూరిస్తూ వైకాపా అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సిద్ధం బహిరంగ సభ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కేంద్రమైన ఏలూరులో ఈనెల మూడో తేదీ శనివారం జరగనుంది. తాడేపల్లిగూడెం నియోజకవర్గం నుంచి సిద్ధానికి సన్నద్ధమవుతూ డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ గురువారం కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. దీనికి ఏలూరు నుంచి పార్టీ సీనియర్ నాయకులు ఘంటా ప్రసాద రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 2024 ఎన్నికల్లో 175 కి 175 స్థానాలు గెలిచేలా పక్కా ప్రణాళికలు రూపొందించారని, దానికి అనుగుణంగా మనమంతా పనిచేయవలసిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే ఉత్తరాంధ్రలో నిర్వహించిన సిద్ధం భారీ బహిరంగ సభకు జనం ఉప్పెనల లక్షల్లో తరలి వచ్చారని, ఆ సభ విజయవంతం కావడంతో ప్రతిపక్ష పార్టీలకు దడ పట్టుకుందన్నారు. ఈ నెల మూడో తేదీన ఏలూరులో ఉమ్మడి పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాలకు సంబంధించి సిద్ధం సభ జరుగుతోందన్నారు. దీనికి మన పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హాజరై శ్రేణులను ఉత్తేజ పరచడంతో పాటు ప్రజలకు సందేశం ఇస్తారన్నారు. సిద్ధం సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రతి గ్రామం నుంచి, ప్రతి వార్డు నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు తరలి రావాలని పిలుపునిచ్చారు. దీనికోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ తెలియజేశారు. ఈ సందర్భంగా అనుసరించవలసిన పలు అంశాలపై సూచనలు చేశారు. వైకాపా జిల్లా సీనియర్ నాయకులు ఘంటా ప్రసాద రావు మాట్లాడుతూ ఏలూరులో జరగనున్న సిద్ధం సభకు డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ప్రాతినిధ్యం వహిస్తున్న తాడేపల్లిగూడెం నియోజకవర్గం నుంచి విశేషమైన స్పందన కనిపిస్తుంది అన్నారు.

తమ అంచనాలకు మించి సిద్ధం సభకు తరలిరావడానికి ప్రజలు సిద్ధమవుతున్నారని, వారికి అవసరమైన అన్ని ఏర్పాట్లు మంత్రి కొట్టు సారధ్యంలో చేస్తున్నామన్నారు. సిద్ధం సభను విజయవంతం చేయడం ద్వారా ప్రతిపక్ష పార్టీల వెన్నులో వణుకు పుట్టించడంతోపాటు, వచ్చే ఎన్నికల్లో వైకాపాదే విజయం అని డంకా భజాయించి చాటి చెప్పాల్సిన అవసరం మనందరి పైన ఉందన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, యూత్ లీడర్ కొట్టు విశాల్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తెన్నేటి జగ్జీవన్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కర్రి భాస్కరరావు, వన్ టౌన్ జెసిఎస్ కన్వీనర్ కొలుకులూరి ధర్మరాజు, కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సంపత్ రావు కృష్ణారావు, పలువురు సొసైటీ చైర్మన్లు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు ఇన్చార్జిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్ మున్సిపల్ కమిషనర్‌గా కృష్ణ



**బద్వేలు** బద్వేల్ మున్సిపల్ కమిషనర్ గా కృష్ణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన విజయవాడ నుంచి ఇక్కడికి వచ్చారు.

ఇక్కడ పనిచేస్తున్న కె.వి కృష్ణారెడ్డి నెల్లూరు జిల్లా కందుకూరు మున్సిపల్ కమిషనర్గా బదిలీ అయ్యారు.

## ఒకరి రక్తదానం మరో ముగ్గురికి

# ప్రాణదానంతో సమానం

**- 6వ నగర పోలీస్ స్టేషన్ సిఐ వీరు నాయక్.**



**నెల్లూరు** నేటి సమాజంలో రోజురోజుకీ పెరుగుతున్న రక్త నిల్వల అవసరం మేరకు ఒకరి రక్తదానం మరో ముగ్గురికి ప్రాణదానం అని నెల్లూరు నగరంలోని స్థానిక ఆరవ నగర పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ వీరు నాయక్ పేర్కొన్నారు. బంగారు భూమి డెవలపర్స్ చైర్మన్ రఘురాం తన జన్మదినోత్సవం సందర్భంగా నెల్లూరు నగరంలోని స్థానిక అన్నపూర్ణ అపార్ట్మెంట్ ప్రాంతంలో తల సేమియా వ్యాధి బారిన పడిన చిన్నారుల కోసం రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో గురువారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ వీరు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు భూమి డెవలపర్స్ సంస్థలో పనిచేస్తున్న రాజా ,బాబులతో పాటు మార్కెటింగ్ సిబ్బంది కార్యాలయ సిబ్బంది మరియు సహచర సన్నిహితుల సంయుక్త సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరానికి నిర్వహించడం హర్షనీయం అని అన్నారు.బంగారు భూమిలో పెట్టుబడి భావితరాలకు అధిక రాబడి అనే విధంగా సరసమైన ధరలతో నాణ్యమైన వ్యాపార ధోరణిలో సొంత ఇంటి గలను నెరవేర్చుకోవాలని వారి సంకల్పం నెరవేరేందుకు బంగారు భూమి డెవలపర్స్ వెంచర్స్ నందు మధ్యతరగతి కుటుంబీకులు సైతం కొనుగోలు చేయగల ఆర్థిక సామర్థ్యానికి తగ్గట్టుగా ప్లాట్లు విక్రయించేందుకు చైర్మన్ రఘురాం తన వంతు సహకారం అందించడం సంతోషకర విషయం అని అన్నారు. ఎంతోమంది నిరుద్యోగులకు అర్హతకు మించి ఉద్యోగం కల్పించి, వారందరికీ ఉపాధి కల్పిస్తున్న బంగారు భూమి డెవలపర్స్ చైర్మన్ రఘురామ్ సామాజిక సేవలు అభినందనీయమని ఆయన సేవలను ప్రశంసించారు.ఈ సందర్భంగా బంగారు భూమి డెవలపర్స్ మార్కెటింగ్ కార్యాలయ సిబ్బందితోపాటు వినియోగదారులు స్నేహితులు మిత్రులు పాల్గొని బాణాసంచా పేల్చి, భారీ కేక్ కటింగ్ చేసి స్వీట్స్ పంచుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ వెంకటేశ్వర్లు , గ్రీన్ హోమ్స్ మేనేజర్ భాస్కర్ గౌడ్ తమ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో సుమారు 300 మంది పాల్గొనగా వందమందికి పైగా రక్త నిలబడి అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సిబ్బంది భాస్కర్, అరిగల సాయి లతోపాటు రఘు రామ్ మిత్రబృందం చింతల తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌పై దాడి అప్రజాస్వామికం..

**- ఎన్ ఎస్ యు ఐ**

**ఎమ్మిగనూరు** ఎమ్మిగనూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పై దాడి అప్రజాస్వామికమని కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం. ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ న్యాయ జోడో పాదయాత్ర సందర్భంగా పశ్చిమ బెంగాల్లో పర్యటిస్తున్న రాహుల్ గాంధీ పై అల్లరి మూకలు దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో రాజకీయ నాయకులు పర్యటనలు, సభలు, సమావేశాలు నిర్వహించుకునే హక్కు ఉందన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో పాదయాత్ర చేస్తున్న రాహుల్ గాంధీకి అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. రాహుల్ కు లభిస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే ప్రత్యక్ష పార్టీల నాయకులు భౌతిక దాడులకు దిగడం క్షమించరాని నేరం అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా పశ్చిమబెంగాల్ ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టాలని, అలాగే దాడులకు దిగిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బిజెపికి దేశ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. ఎన్ని అడ్డంకులు వచ్చిన రాహుల్ గాంధీ గారు దేశ పాదయాత్రను ఆపలేరు అన్నారు.

# 20 కుటుంబాలు ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ పార్టీలో చేరిక...





**నంద్యాల** నంద్యాల పట్టణం 35వ వార్డు పరిధిలోని సలీం నగర్ కు చెందిన 20 కుటుంబాలు గురువారం నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సమక్షంలో ఏఉూ కన్వీనర్ ధాల్ మిల్ అమీర్, స్థానిక కౌన్సిలర్ షేక్ బాషిద్,గౌస్ పైలెట్,అదిల్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి పార్టీలో చేరడం జరిగింది. వీరందరిని ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి హృదయ పూర్వకంగా ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారిని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నంద్యాల పట్టణంలోని సలీం నగర్ ప్రాంతంలో అందరూ ఐకమత్యంగా కలిసిమెలిసి ఉండడం చాలా సంతోషంగా ఉందని. ఈ 5 సంవత్సరాలలో రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి, సుపరిపాలన, అలాగే నంద్యాల నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులైన వీరంతా కలసి వచ్చి వైఎస్ఆర్సిపి పార్టీలో చేరడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. వైయస్సార్ పార్టీలో చేరిన అందరిని ప్రత్యేకంగా అభినందించారు. సలీం నగర్ ప్రాంతంలో అర్బన్ హెల్త్ సెంటర్, డ్రైన్స్ , సిసి రోడ్లు, కల్వర్టులు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. రానున్న ఎన్నికల్లో సలీం నగర్ వాసులు అందరూ ఏకతాటిపై నిలిచి వైఎస్ఆర్సిపి పార్టీకి అండగా ఉండడం శుభపరిణామాన్నారు. నంద్యాలలో తిరిగి వైఎస్ఆర్సిపి జెండా ఎగురవేస్తామని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో షఫీవుల్లా, సోహెల్,యూనిస్, అబ్దుల్లా,ఫాజిల్,మున్వర్ అలీఖాన్,నూరుల్లా, గణేష్,సమీర్,సా కైలన్,ఇమ్రాన్,మునల్ అలీ ఖాన్,తదితరులు పాల్గొన్నారు.

## మన అందరికీ మంచి చేస్తున్న

# జగనన్నను ఆశీర్వదించండి

**- అధునాతన రైల్వే స్టేషన్, బస్టాండ్ లను తీసుకొస్తున్న గురుమూర్తికి మళ్లీ అవకాశం ఇవ్వండి**

**- టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి విజ్ఞప్తి**



**తిరుపతి** మనందరికీ మంచి చేస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, తిరుపతిని దేశంలోనే ఆదర్శ నగరంగా తీర్చిదిద్దితున్న భూమన అభినయ్ ని ఎమ్మెల్యే గా అదరించి ఓట్లు వేయాలని, తిరుపతిలో అధునాతన రైల్వే స్టేషన్, బస్టాండ్ తీసుకొస్తున్న గురుమూర్తికి ఏంపిగా మరో అవకాశం ఇవ్వాలని టీటీడీ చైర్మెన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాలను స్థానిక రాయల్ నగర్, ఎల్ బీ నగర్, మునిరెడ్డి నగర్, రాజీవ్ నగర్ కాలనీల్లో నిర్వహించగా టీటీడీ చైర్మెన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ముఖ్య అతిథిగా, తిరుపతి ఎం.పి డాక్టర్ మద్దిల గురుమూర్తితో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలను ఉద్దేశించి భూమన కరుణాకర రెడ్డి ప్రసంగిస్తూ పేదోళ్లకు జగనన్న చేసినంత సహాయం మరెవరూ చేయలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల యాభై వేల కోట్ల రూపాయలు నేరుగా ప్రజల ఖాతాల్లోనే జమ చేశారని భూమన తెలిపారు. ఒక్క తిరుపతిలోనే 1,700 కోట్ల రూపాయలు అందించారని చెప్పారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఎన్ని విమర్శలు చేసినా జగనన్న రాష్ట్ర బడ్జెట్ అంతా పేదలకే ఖర్చు చేస్తున్నారని తెలిపారు. జగనన్న రాష్ట్రంలో 31లక్షల ఇళ్లు కట్టించే కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. తిరుపతిలోనే 24,500 ఇళ్ల స్థలాలు మంజూరు చేశారని, త్వరలోనే ఇళ్ల నిర్మాణ పనులు కూడా పూర్తి చేస్తామని ప్రకటించారు. జగనన్న ఆశీస్సుల వల్లే ఇంత అభివృద్ధి సాధ్యమైందని అన్నారు. టీటీడీలో ఏడున్నర వేల మంది ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు ఇచ్చామన్నారు. పారిశుధ్య కార్మికులకు ఐదు వేల రూపాయల జీతం పెంచామని భూమన కరుణాకర రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమాల్లో దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, పాలగిరి ప్రతాప్ రెడ్డి, దేవానంద్, కార్పొరేటర్లు పైడి సునీత, ఈశ్వరి, శేఖర్ రెడ్డి, అనీల్, డిష్ చంద్ర, తిమ్మారెడ్డి, బాలిశెట్టి కిశోర్, అనీల్ రాయల్, బ్రహ్మానందం, రెడ్డిరాణి తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలపై విజిలెన్స్ విచారణ జరిపి వాస్తవాలు నిగ్గు తేల్చాలి

**- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన రాజా యాదవ్**

**నెల్లూరు** జగనన్న కాలనీలపై ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి విజిలెన్స్ ఎంక్వైరీ వేసి



వాస్తవాలను నీగ్గు తేల్చాలని,లేనిపక్షంలో టీడీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని,అవసరమైతే కోర్టు మెట్లైనా ఎక్కుతామని నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం టిడిపి అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్ పేర్కొన్నారు.వెంకటాచలంలో గురువారం టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రివర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశానుసారం మండల టీడీపీ ఆధ్వర్యంలో జగనన్న కాలనీలలో ఇళ్ల స్థలాల పంపిణీలో భారీగా అవకతవకలు, లెవలింగ్ పేరిట రూ.కోట్ల రూపాయల అవినీతి జరిగిందంటూ టీడీపీ నేతలు నిరసన చేపట్టారు.తహసిల్దార్ కార్యాలయం ఎదుట జగనన్న కాలనీలలో ఇళ్లస్థలాల పంపిణీలో జరిగిన అవకతవకలు, అవినీతి, అక్రమాలను నీగ్గు తేల్చాలంటూ, మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్ కు టీడీపీ సీనియర్ నాయకులు రావూరి రాధాకృష్ణమనాయుడు, మావిల్లపల్లి శ్రీనివాసులు నాయుడు, చల్లా నాగార్జున్ రెడ్డి, వల్లూరు రమేష్ నాయుడు, ఈపూరు సుబ్బారెడ్డి, రావూరి పద్మనాభ నాయుడు, ఈపూరు మురళీధర్ రెడ్డి, చాట్ల వెంకటసుబ్బయ్య, దువ్వూరు లక్ష్మమ్మ తోపాటు అనుబంధ సంఘాల నాయకులతో కలిసి గుమ్మడి రాజా యాదవ్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్ మాట్లాడుతూ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సర్వేపల్లి నియోజకవర్గంలో జగనన్న ఇళ్ల స్థలాల పంపిణీలో భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపించారు. వెంకటాచలం మండలంలో జగనన్న ఇళ్ల స్థలాల పంపిణీ మాటున వైసీపీ నాయకుల అవినీతి, అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని తన ఆవేదన వ్యక్తపరిచారు.మంత్రి కాకాణికి తెలిసే అతని అనుచరులు జగనన్న కాలనీలలో అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు వ్యక్తం చేశారు.అనికేపల్లి, గొలగమూడి, నిడిగుంటపాళెం, వెంకటాచలం, ఎర్రగుంట ఇలా చెప్పుకుంటూ పోతే మండలంలోని అన్ని గ్రామాల్లో వేసిన జగనన్న కాలనీలలో లెక్కకు మించినంత అక్రమాలు జరిగాయని ఈ సందర్భంగా తెలియజేశారు. జగనన్న కాలనీలలో లెవెలింగ్ పేరిట రూ.కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని తెలిపారు.గతంలో వెంకటాచలం మండలంలో పనిచేసిన తహసీల్దార్ల్ లను భయపెట్టో, బెదిరించో, ఆశ చూపించో, ఇంకో విధంగా బానిసచేసా ఇళ్ల స్థలాల పట్టాలపై ఇప్పుడు సంతకాలు పెట్టించుకుంటున్నారని, ఆ పట్టాలపై నియమిత తేదీలు వేయకుండానే సంతకాలు చేయించుకొని వైసీపీ నాయకుల ఇళ్లల్లో పెట్టుకొని ఆ పట్టాలను అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు.నామం మాత్రం సభలో 1,2 పంచి మిగిలిన పట్టాలు వైసీపీ నాయకుల వద్దే పెట్టుకుని వారి ఇళ్లకు పిలిపించి డబ్బులు తీసుకొని పట్టాలు ఇవ్వడం దారుణం అని అన్నారు. తాము ఎన్నో ఏళ్ల నుండి రాజకీయాలు చేస్తున్నామని,ఇలాంటి పనికిమాలిన దుర్మార్గమైన రాజకీయాలు చూడలేదన్నారు.మంత్రి కాకాణి ఇలాకాలో జగనన్న కాలనీలలో ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీలో జరిగిన అవకతవకలు, లెవెలింగ్ పేరిట రూ.కోట్ల రూపాయల అవినీతి, అక్రమాలపై తక్షణమే స్పందించి విజిలెన్స్ ఎంక్వైరీ వేయించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి వాస్తవాలను నీగ్గు తేల్చాల్సిన బాధ్యత జిల్లా ఉన్నతాధికారులదే అని అన్నారు.

అర్హత కలిగిన పేదలకు ఇళ్ల స్థలాలు అందించకుండా మొండి చేయి చూపించారుని చెప్పారు.జిల్లా ఉన్నతాధికారులకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే వెంకటాచలం మండలంలో వేసిన జగనన్న కాలనీలలో జరిగిన అవినీతి, అక్రమాలు, ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీలో జరిగిన అవకతవకలు, జగనన్న కాలనీలో జరిగిన లెవెలింగ్ పనులపై పూర్తిస్థాయిలో విజిలెన్స్ ఎంక్వైరీ వేసి అవినీతి, అక్రమాలను నీకు తేల్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు శుభాకాంక్షలు తెలిపిన బోసాని పవన్ కుమార్




ఉప్పల్ ( ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గజ్వేల్ ఎమ్మెల్యేగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి కెసిఆర్ కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు బోసాని పవన్ కుమార్, ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంటు స్థానం నుండి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించినందుకు ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## స్వల్పంగా పెరిగిన వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరలు

**న్యూ ఢిల్లీ :** మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టనున్న తరుణంలో ఫిబ్రవరి నెల ప్రారంభం కానుండటంతో చమురు కంపెనీలు గ్యాస్ సిలిండర్ ధరలను ప్రకటించాయి. వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరలను స్వల్పంగా పెంచగా.. దేశీయ గ్యాస్ సిలిండర్ ధరలలో ఎలాంటి మార్పు లేదు. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరలను చివరగా ఆగస్టు 30న సవరించిన చమురు కంపెనీలు.. ఇప్పటి వరకు ఎలాంటి మార్పు చేయలేదు. దేశంలోని ప్రధాన నగరాల్లో గ్యాస్ ధరలు ఎలా ఉన్నాయో ఓసారి చూద్దాం..

**స్వల్పంగా పెరిగిన గ్యాస్ ధరలు..** వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర స్వల్పంగా మారింది. దేశ రాజధాని ఢిల్లీలో వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర రూ. 14 పెరగగా, కోల్‌కతాలో రూ.18 పెరిగింది. హైదరాబాద్‌లో రూ. 17 పెరిగింది. విజయవాడలో రూ. 17 పెరిగింది. ముంబైలో రూ.15 పెరిగింది. చెన్నైలో రూ.12.50 పెరిగింది. ఆయా నగరాల్లో వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర పెరిగిన తరువాత రేట్స్ ఇలా ఉన్నాయి.

ఢిల్లీ – రూ. 1769.50
ముంబై – రూ. 1723.50
కోల్‌కతా – రూ. 2047.00
విజయవాడలో రూ. 1934.50
చెన్నై – రూ.1937.00
హైదరాబాద్ – రూ. 2002.00

డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరలు..

డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పు లేదు. దేశీయ సిలిండర్ల ధరల్లో వరుసగా ఆరోసారి ఎలాంటి మార్పు లేదు. తాజాగా లెక్కల ప్రకారం దేశ రాజధాని ఢిల్లీలో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ.903. కోల్‌కతాలో ధర రూ.929గా ఉంది. ముంబై ప్రజలు గృహ గ్యాస్ సిలిండర్ ధర రూ.902.50 చెల్లించాలి. చెన్నైలో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ.918.50. హైదరాబాద్‌లో రూ. 955.00, విజయవాడలో రూ. 927 చొప్పున ఉంది. కాగా, ఆగస్టు 30, 2023 తర్వాత డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పు లేదు. ఆగస్టు 29న ప్రభుత్వం డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరను రూ.200 తగ్గించింది.

గ్రీన్ హైడ్రోజన్‌కు రూ.600కోట్లు

## ఉచిత కంప్యూటర్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం



**బేతంచర్ల :** బేతంచర్ల పట్టణంలోని సాయి కంప్యూటర్స్ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని సాయి కంప్యూటర్స్ అధినేత దస్తగిరి ఒక ప్రకటనలో తెలియజేశారు. పదవ తరగతి పాసైన నిరుద్యోగ యువతీ యువకులు ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, విద్యార్హత సర్టిఫికెట్లు జిరాక్స్ కాపీలతో ఫిబ్రవరి 14 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని మిగతా వివరాల కొరకు బేతంచర్ల పట్టణంలోని భారత్ బేకరీ వద్ద ఉన్న సాయి కంప్యూటర్స్ ట్రైనింగ్ సెంటర్ నందు సంప్రదించాలని లేదా 9603437726 నంబర్ ద్వారా సంప్రదించాలని కోరారు.

## కరకంబాడిలో వడగ విప్పిన భూకబ్జా సర్పం

**తిరుపతి** చెట్టు, పుట్ట,గుట్ట కాదేది కబ్జాకు అనర్హం అన్న చందాన భూ బకాసురులు కబ్జాలకు తెగబడుతున్నారు. పోలీస్ యంత్రాంగం, రెవెన్యూ యంత్రాంగం, కోర్టులను సైతం ధిక్కరిస్తున్నారు యదేచ్ఛగా కబ్జా పర్వాన్ని సాగిస్తున్నారు. తాజాగా కరకంబాడి వద్ద ఆటువంటి ఉదంతం ఒకటి చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే. : కరకంబాడి గ్రామ లెక్క దాఖల భూమి కబ్జాకు గురైందని సిద్దాల రవిబాబు అనే బాధితుడు కలెక్టర్కు అర్జీ ఇవ్వడానికి గురువారం తిరుపతి కలెక్టరేట్ కు వచ్చారు. బాధితుడు రవిబాబు తెలిపిన వివరాల మేరకు రేణిగుంట మండలం కరకంబాడి గ్రామ లెక్క దాకల 153/1 సర్వే నంబర్లలో గల 44 ఎకరాల 95 సెంట్లు భూమి కలదు అని వివరించారు. ఈ భూమికి సంబంధించి ప్రభుత్వం వారితో తమ కుటుంబానికి దాదాపుగా 20 సంవత్సరాలుగా కేసు నడుస్తోందని అన్నారు.

ఈ భూమి వారికి పిత్రార్జితంగా వచ్చిందని తెలిపారు. ఇటీవల కాలంలో 2018 లో ఈ కేసు పై ఇంజక్షన్ ఆర్డర్ పొందామని తెలిపారు. భూ సమస్య కోర్టు పరిధిలో ఉన్న ఈ తరుణంలో కొందరు స్థానికేతరులు జనవరి 26వ తేదీ నుండి అక్రమంగా భూమిలోకి చొరబడి స్థానిక ప్రజలను మారణాయుధాలతో భయభ్రాంతులకు గురి చేసి తాత్కాలిక దేరాలు వేసి ఆక్రమించుకుంటున్నారని ఆగ్రహించారు. మా గ్రామంలోని మహిళలను సైతం అసభ్యకరంగా మాట్లాడుతున్నారని మద్యపానం చేస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని అన్నారు. పోలీసువారికి ఎమ్మార్వో వారికి విన్నవించుకున్నా కూడా అక్రందనలు పట్టించుకోలేదని వాపోయారు. ఈ విషయమై తిరుపతి కలెక్టర్ వారు వెంటనే స్పందించి అక్రమణ దారుల వెనుక ఎవరి హస్తం ఉంది అనే కోణంలో విచారించాలని విన్నవించుకున్నారు అలాగే ఆక్రమణదారులను తరిమివేసి ప్రజలకు న్యాయవ్యవస్థపై గల నమ్మకాన్ని నిలబెట్టాలని కోరుకున్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కరకంబాడి గ్రామస్తులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షపై ప్రత్యేక దృష్టి

**నందికొట్కూర్** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై ప్రత్యేక దష్టి సారించి, ప్రజలకు వైద్యాన్ని మరింత చెరువు చేయాలని సచివాలయం సంబంధితకి వైద్య శాఖ అధికారులను ఆదేశించారు . గురువారం సచివాలయం మరియు వైద్యశాఖ అధికారులతో సమీక్షించారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కిషోర్ మాట్లాడుతూ.జగనన్న ఆరోగ్య సురక్ష-2, వైయస్సార్ ఆరోగ్య శ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీ, ఆయుష్మాన్ భారత్ ఈ కేవైసీ, కార్డుల పంపిణీ సచివాలయాల్లో రెవెన్యూ వసూళ్లు, కుల గణన, జగనన్నకు చెబుదాం జగనన్నకు చెబుదాం తదితర విషయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ.జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 శిబిరాల్లో ఓపి రిజిస్ట్రేషన్ సంఖ్యను పెంచాలని, క్షేత్రస్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. సురక్ష 1.0 లో గుర్తించిన రిఫరల్ కేసులు, కంటి వెలుగు కు సంబంధించి క్యాటరాక్ట్ ఆపరేషన్లు పెండింగ్లో లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వం కొత్తగా ఇస్తున్న ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ వేగవంతం చేసి త్వరగా అందరికీ అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.క్షేత్రస్థాయిలో కులగణన వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. జగనన్నకు చెబుదాంలో వచ్చిన అర్జీలు నిర్ణీత గడువులోగా అర్జీదారులు సంతప్తి చెందే విధంగా పరిష్కరించాలన్నారు.

## టీడీపీ కంచుకోటలపై జగన్ చూపు

మిగిలిన నియోజకవర్గాల సంగతి ఎలా ఉన్నా ముఖ్యంగా మూడు సీట్లపై సీఎం జగన్ ఎక్కువ ఫోకస్ పెట్టినట్టు ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అక్కడ తెలుగుదేశం విజయాన్ని అడ్డుకోవాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు పోటీ చేసే కుప్పంతోపాటు ఆయన కుమారుడు బరిలో ఉండే మంగళగిరి, బావమరిది బాలకృష్ణ నియోజకవర్గం హిందూపురం. మూడు నియోజకవర్గాల బాధ్యతలను పార్టీలోని ఇద్దరి కీలక నేతలకు అప్పగించారు. ముఖ్యంగా చంద్రబాబు పోటీ చేయనున్న కుప్పానికి ఆయన చిరకాల రాజకీయ ప్రత్యర్థి అయిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి బాధ్యతలు అప్పగించారు. వైకాపా అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి సొంత నియోజకవర్గం కన్నా కుప్పంపైనే పెద్దిరెడ్డి ఎక్కువ దృష్టి సారించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం నేతలను కనీసం నామినేషన్లు వేయనీయకుండ అడ్డుకున్నారు. వరుసగా ఏడుసార్లు కుప్పం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన చంద్రబాబు సొంత నియోజకవర్గంలో మున్సిపాలిటీలు సహా పంచాయతీలు, జెడ్పీటీసులను వైసీపీ పెద్దసంఖ్యలో కైవసం చేసుకుంది. చంద్రబాబును ఆయన సొంత నియోజకవర్గంలోనే అడుగు పెట్టనివ్వకుండా అడ్డుకున్నారంటే... వైసీపీ ఈ సీటుపై ఎంత ముందస్తుగా దృష్టిసారించిందో అర్థం చేసుకోవచ్చు. ఎప్పుడూ లేనంతంగా చంద్రబాబు సైతం పదేపదే కుప్పంలో పర్యటించి శ్రేణులకు భరోసా ఇవ్వాల్సి వస్తోంది.

### మంగళగిరిలో మరోసారి

తెలుగుదేశం కీలక నేత నారా లోకేశ్ పోటీ చేయనున్న మంగళగిరిలో మరోసారి పాగా వేయాలని సీఎం జగన్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. ఈ నియోజకవర్గంలో గెలుపోటములను డిసైడ్ చేసే చేనేత కార్మికులను ప్రసన్నం చేసుకునేందుకు ఏడాది ముందు నుంచే ప్రయత్నాలు ప్రారంభించారు. ఆ సామాజికవర్గంలో ఉన్న కీలక నేత గంజి చిరంజీవిని తెలుగుదేశం పార్టీ నుంచి వైసీపీలోకి లాగేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డిని కాదని గంజి చిరంజీవికి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు జగన్. పార్టీలో నెంబర్ 2గా ఉన్న విజయసాయిరెడ్డికి మంగళగిరిలో గెలుపు బాధ్యతలు అప్పగించారు. లోకేశ్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించాల్సి ఉండటంతో ... వైసీపీ లీడర్లు ఇక్కడ పనులు మెల్లగా చక్కబెడుతున్నారని తెలిసింది. ఈ విషయాన్ని గ్రహించిన యువనేత తక్షమే అప్రమత్తయ్యారు. నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తున్నారు..

### హిందూపురంలో మహిళా కార్డు

తెలుగుదేశం కంచుకోట హిందూపురం బద్దలు కొట్టేందుకు వైకాపా సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రేయింబవళ్లు అక్కడే మకాం వేస్తున్నారు. కొత్త సమన్వయకర్తగా దీపికా రెడ్డిని తీసుకొచ్చారు. హిందూపురం నియోజకవర్గ వ్యాప్తంగా వాల్మీకి, బోయ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు అధిక సంఖ్యలో ఉన్నారు. దీంతో ఆ సామాజిక వర్గానికి చెందిన శాంతమ్మను లోక్‌సభ అభ్యర్థినిగా బరిలో దింపుతున్నారు. నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ అసమ్మతివర్గాన్ని ఏకతాటిపైకి తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. నందమూరి కుటుంబానికి అనుకూలంగా ఉన్న ఈ నియోజకవర్గంలో ఈసారి మహిళా కార్డు చూపి మగువల ఓట్లు కొల్లగొట్టేందుకు పెద్దిరెడ్డి పావులు కదుపుతున్నారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల్లో మంత్రి పెద్దిరెడ్డి స్వయంగా పర్యటించారు. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చిన వైసీపీ సీనియర్ నేత నవీన్ నిశ్చలను కార్యక్రమాల్లో పాలుపంచుకునే విధంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కృషి చేశారు. తెలుగుదేశంలోని అసమ్మతి వర్గాన్ని సైతం ఆయన చేరదీస్తున్నట్లు తెలిసింది.

## తెలంగాణను పునర్ నిర్మిద్దాం

క్రయ విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని, హైదరాబాద్‌ను డ్రగ్స్ ఫ్రీ సిటీగా చేయాలని వారికి సూచించారు. యువతీ, యువకులను డ్రగ్స్ వ్యసనం నుంచి బయటపడేయాలన్నారు. రోజురోజుకు సైబర్ క్రైమ్స్ అతిపెద్ద ముప్పుగా పరిణమించాయని, వాటిని అరికట్టెందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పోలీసు ఆఫీసర్లకు సీఎం విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం అందుబాటులో ఉన్న ఆధునిక టెక్నాలజీని వినియోగించుకోవాలని, అభివృద్ధి చెందిన దేశాల్లో అనుసరిస్తున్న పద్ధతులపై అధ్యయనం చేయాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు నిరంతరం కష్టపడుతున్నారని సీఎం అభినందించారు. పోలీసుల సమస్యలు తెలుసుకోవడానికి, వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీజీపీ రవిగుప్తా, అడిషనల్ డీజీ శివధర్రెడ్డి, సీఐడీ అడిషనల్ డీజీ షికా గోయల్, హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాసరెడ్డి, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## సీఎంను కలిస్తే ట్రాప్‌లో పడే ఛాన్స్

సూచించారు. అందరి అభిప్రాయాలతోనే ఎంపీ అభ్యర్థుల ప్రకటన ఉంటుందన్నారు. 6 నుంచి 8 ఎంపీ సీట్లు వస్తాయని సర్వేలు చెప్తున్నట్టు కేసీఆర్ వెల్లడించారు. మరోవైపు త్వరలో జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన కార్యాచరణ సంబంధిత అంశాల గురించి చర్చించి, పలు సూచనలు చేశారు. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యేలకు కేసీఆర్ పరోక్షంగా వార్నింగ్ ఇచ్చినట్టు తెలుస్తోంది. కొత్తగా ఎంపికైన ఎమ్మెల్యేలు జాగ్రత్తగా ఉండాలని కేసీఆర్ సూచించారు. ఎవరో ఏదో చెబితే విని ట్రాప్‌లో పడొద్దన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని మంచి ఆలోచనతో ప్రభుత్వంలోని వారిని కలవటం వల్ల జనాల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని హెచ్చరించారు. అభివృద్ధి కోసం మంత్రులకు వినతి పత్రాలు ఇవ్వండని కానీ వాళ్లు ప్రజల్లో ఉన్నప్పుడే ఇవ్వాలని ఎమ్మెల్యేలకు కేసీఆర్ సూచించారు. ఒకవేళ సీఎంను కానీ, ప్రభుత్వ పెద్దలను కానీ కలవాలంటే అధిష్ఠానానికి ముందే సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఎవరూ ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యేలకు కేసీఆర్ సూచించారు.అయితే ఇటీవల సీఎం రేవంత్ రెడ్డిని ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన నలుగురు ఎమ్మెల్యేలతో పాటు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ కూడా కలిసిన విషయం తెలిసిందే. అయితే రేవంత్ రెడ్డిని కలిసిన వెంటనే ఆ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా పార్టీని వీడుతున్నారు కాంగ్రెస్‌లో చేరనున్నారంటూ తీవ్రస్థాయిలో ప్రచారం జరిగింది. కాగా తామంతా నియోజకవర్గాల అభివృద్ధి కోసమే సీఎం రేవంత్ రెడ్డిని కలిశామంటూ వివరణ ఇచ్చుకున్నా ప్రచారం మాత్రం గట్టిగానే జరుగుతోంది.ఈ విషయం కేసీఆర్ వరకూ చేరటంతో ఆ ఎమ్మెల్యేలకు గులాబీ బాస్ చురకంటించినట్టు తెలుస్తోంది. దీంతో ఎమ్మెల్యేలకు కేసీఆర్ ఇచ్చిన ఆదేశాలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. మరి కేసీఆర్ ఇచ్చిన ఆదేశాలతో ఎమ్మెల్యేలు ఎలా స్పందించనున్నారన్నది ఆసక్తికరంగా మారాయి.

## తెరుచుకున్న 'జ్ఞానవాపి' భూగర్భ గృహం

మధ్యాహ్నం 12 గంటలకు భోగ్ నిర్వహించినట్లు తెలిపారు. రోజుకు 5 సార్లు హారతి కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. తెల్లవారు జామున 3.30 గంటలకు మంగళ, మధ్యాహ్నం 12 గంటలకు భోగ్, సాయంత్రం 4 గంటలకు అప్రనాహ్, రాత్రి 7 గంటలకు సాయంకాల్ రాత్రి 10.30 గంటలకు షాయన్ ఉంటుందని ట్విటర్ వేదికగా విష్ణు శంకర్ జైన్ పేర్కొన్నారు.వారణాసి కాశీ విశ్వనాథ్ ఆలయానికి పక్కనే ఉన్న మసీదులోపల వ్యాస్ కా తెహ్కానాలో వ్యాస్ కుటుంబానికి చెందిన జితేంద్ర నాథ్ వ్యాస్ పూజలు నిర్వహించారు. 31 ఏళ్ల తర్వాత పూజలు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. జితేంద్రనాథ్ వ్యాస్ సహా మొత్తం ఐదుగురు పూజరులు, వ్యాస్ కుటుంబ సభ్యులు, వారణాసి జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ పూజా సమయంలో ఆలయంలో ఉన్నారు. ఇదే సమయంలో వారణాసి కోర్టు ఇచ్చిన ఆదేశాలను ముస్లిం సంస్థలు హైకోర్టులో సవాల్ చేశాయి. ముస్లిం పక్షానికి చెందిన అంజుమ్ ఇంతేజామియా కమిటీ వారణాసి కోర్టు నిర్ణయాన్ని అలహాబాద్ హైకోర్టులో సవాల్ చేశాయి. ఈ క్రమంలోనే ముస్లిం పక్షాలు వేసిన పిటిషన్‌ను విచారణ జరిపే ముందు తమ వాదనలు వినాలని హిందూ పక్షాలు అలహాబాద్ హైకోర్టులో కేవియట్ దాఖలు చేశాయి. ముస్లిం పక్షాల తరఫున వాదిస్తున్న లాయర్ అఖ్లాఖ్ అహ్మద్ తమకు అనుకూలంగా ఉన్న 2022 నాటి అడ్వకేట్ కమీషనర్ నివేదిక, ఏఎస్ఐ నివేదిక, 1937 నాటి నిర్ణయాన్ని వారణాసి కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు పట్టించుకోలేదని తెలిపారు. 1993 కి ముందు వ్యాస్ కా తెహ్కానాలో ప్రార్థనలు జరిగాయని హిందూ పక్షం ఎలాంటి ఆధారాలు చూపించలేదని ఆ స్థలంలో అలాంటి విగ్రహం ఏదీ లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం జ్ఞానవాపి మసీదు ఉన్న ప్రాంతంలోని నేలమాళిగలో 4 తెహ్కానాలు ఉన్నాయి. వాటిలో ఒకటి ఇప్పటికీ అక్కడ నివసించే వ్యాస్ కుటుంబం ఆధీనంలో ఉంది. వంశపారంపర్య పూజారిగా తనను తెహ్కానాలోకి ప్రవేశించి పూజను పునఃప్రారంభించేందుకు అనుమతించాలని వ్యాస్ పిటిషన్ దాఖలు వేశారు.

## విశాఖలో క్రికెట్ సందడి

**విశాఖపట్నం** విశాఖ సాగరతీరంలో క్రికెట్ సందడి మొద లైంది.భారత్- ఇంగ్లాండ్ లు మరో మూడు రోజుల్లో విశాఖ వేదికగా తలబడబోతున్నాయి. మళ్లీ చాలా రోజుల తర్వాత విశాఖలో జరుగుతు న్న క్రికెట్ మ్యాచ్ కావడంతో క్రికెట్ అభిమానులు సంబరపడు తున్నారు. తమకు ఇష్టమైన క్రికెటర్లను నేరుగా చూడవచ్చని ఆసక్తి గా ఎదురుచేస్తు న్నారు. భారత్- ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్ లో భాగంగా ఫిబ్రవరి 2 న నుంచి రెండో టెస్టు మ్యాచ్ కి విశాఖపట్నంలోని డాక్టర్ వైఎస్సార్ ఏసీఏ- వీడీసీఏ అంత ర్జాతీయ క్రికెట్ స్టేడియం వేదికగా జరగ నుంది.ఈ నేపథ్యంలో ఇప్పటికే విశాఖలో విండోవటల్ కి భారత్, ఇంగ్లాండ్ జట్లు చేరుకున్నాయి. రోజు కు 2 వేల మంది చొప్పున 5 రోజులకు 10 వేల మంది విద్యా ర్థులకు ఉచిత ఎంట్రీ ఇవ్వనున్న దృష్ట్యా వారి ఐడీ కార్డులను పరిశీలించి స్టేడియంలోకి పంపించనున్నా రు.మరోవైపుఅమీతుమీ తేల్చుకోవడానికి టీమ్ ఇండి యా, ఇంగ్లాండ్ జట్ల క్రికెటర్లు ముమ్మర సాధన చేస్తు న్నారు. పీఎంపాలెం ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ స్టేడి యంలో ప్రారంభం కానున్న ఈ మ్యాచ్ భారత్ కు కీలకంగా మారింది. మొదటిమ్యాచ్లో ఓడిపోవడం, గాయాలతో కీలక ఆటగాళ్లు దూరం కావడంతో భారత జట్టు కఠిన సవాల్ ను ఎదుర్కొంటోంది. బ్యాటింగ్, బౌలింగ్, క్యాచ్లు పట్టడం తదితర విభాగాల్లో భారత్ క్రికెటర్ల సాధన జోరుగా సాగింది.

## 7 లక్షల వరకు నో ట్యాక్స్

ఎప్పటికప్పుడు పెంచుతున్నామన్నారు.

### 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్..

2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నామన్నారు. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశామన్నారు.

### పీఎం స్వానిధి ద్వారా 78 లక్షల మందికి రుణాలు..

పీఎం స్వానిధి పథకం ద్వారా దేశంలోని సుమారు 78 లక్షల మంది వీధి వ్యాపారులకు తక్కువ వడ్డీకే రుణాలు అందించినట్లు చెప్పారు. మరో 2.3 లక్షల మందికి కొత్తగా రుణాలు ఇస్తామన్నారు. ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా జన్ ధన్ ఖాతాలకు రూ.34 లక్షల కోట్లు బదిలీ చేసినట్లు చెప్పారు. దీని ద్వారా ప్రభుత్వానికి రూ.2.7 లక్షల కోట్లు ఆదా అయినట్లు తెలిపారు. స్కిల్ ఇండియా ద్వారా 1.4 కోట్ల మంది యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చామన్నారు.

### పీఎం ముద్ర యోజన..

పీఎం ముద్ర యోజన ద్వారా దేశంలోని 43 కోట్ల మందికి రుణాలు మంజూరు చేసినట్లు చెప్పారు. మొత్తంగా ముద్ర రుణాలు రూ.22.4 లక్షల కోట్లు ఇచ్చినట్లు చెప్పారు ఆర్థిక మంత్రి.

### ఏటా 11.8 కోట్ల రైతులకు పీఎం కిసాన్..

పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన ద్వారా ప్రతి ఏటా 11.8 కోట్ల మంది రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నట్లు చెప్పారు. పీఎం ఫసల్ బీమా యోజన ద్వారా 4 కోట్ల మంది రైతులకు పంట బీమా సాయం అందుతోందన్నారు. జాతీయ విద్యా విధానం ద్వారా మార్పులు తెచ్చామన్నారు. 3 వేల ఐటీఐలు, ఏడు ఐఐటీలు, 16 ఐఐఐటీలు, 15 ఎయిమ్స్ లు, 390 యూనివర్సిటీలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

### రాష్ట్రాలకు సహకారం..

ఆశావహ జిల్లాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సాయం అందిస్తుందన్నారు ఆర్థిక మంత్రి. భారత వృద్ధి పథంలో తూర్పు భాగంలోని రాష్ట్రాలు కీలక పాత్ర పోషించేలా కృషి చేస్తామని తెలిపారు.

## ప్రభుత్వ ఏర్పాటుకు మేం రెడీ

ఈ సందర్భంగా రాజ్ భవన్ బయట చంపయ్ సొరేన్ మీడియాతో మాట్లాడుతూ నిన్న సాయంత్రం ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ రాష్ట్ర ముఖ్యమంత్రిని నాటకీయ పరిణామాల మధ్య అరెస్టు చేయడంతో రాష్ట్ర ప్రజలు ఓ రకమైన కన్ఫ్యూజన్‌లో ఉన్నారని అన్నారు.

### క్యాంపు రాజకీయాలు

మరోవైపు, అధికార కూటమికి చెందిన దాదాపు 40 మంది ఎమ్మెల్యేలు బుధవారం రాత్రి నుంచి రాంచీలోని సర్క్యూట్ హౌస్‌లో బస చేశారు. ఈ ఎమ్మెల్యేలను ఎక్కడికో తరలించే అవకాశం ఉందనే ఊహాగానాలు వచ్చాయి. చివరిని వారిని హైదరాబాద్ కు తరలించారు. హేమంత్ సోరెన్ రాజీనామా తర్వాత కూటమి ఎమ్మెల్యేలంతా జేఎంఎం సీనియర్ నేత, మంత్రి చంపయ్ సోరెన్‌ను శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. సంకీర్ణ ప్రభుత్వం చీలకుండా ఉండేందుకు జేఎంఎం క్యాంప్ రాజకీయానికి తెరలేపింది. కూటమిలో ఉన్న ఎమ్మెల్యేలనందరినీ హైదరాబాద్‌కు తరలించారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేంత బలం జేఎంఎంకు లేదని బీజేపీ అంటోంది. కూటమిలోని కొందరు ఎమ్మెల్యేలతో బీజేపీ సంప్రదింపులు జరుపుతోందన్న ఆరోపణలు వస్తున్నాయి. ఝార?ండ్‌లో అధికారం కోల్పోయే ప్రమాదముందని జేఎంఎం-ఆర్జేడీ-కాంగ్రెస్ కూటమి అప్రమత్తమయింది. ప్రభుత్వాన్ని కూల్చడానికే సీఎం సోరెన్ ను అరెస్టు చేశారని.. ఆ తర్వాత ఎమ్మెల్యేలతో మంతనాలు జరుపుతున్నారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఈ పరిణామాలను దృష్టిలో పెట్టుకుని జేఎంఎంకు మద్దతు ఇస్తున్న 47 మంది ఎమ్మెల్యేలను హైదరాబాద్‌కు తరలించారు.

## మేడారం భక్తులకు శుభవార్త

మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. మరోవైపు ఫిబ్రవరి 2 నుంచి 29 దాకా పర్యావరణ రుసుము వసూలు నిలిపివేస్తున్నట్లు అటవీ శాఖ కూడా ప్రకటించింది. చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో జాతరకు వచ్చే వాహనాలు, రద్దీ నియంత్రణ కూడా కొంత మేరకు సులువు అయ్యే అవకాశం ఉంది. ఇందుకోసం ములుగు జిల్లా అటవీ అధికారి తక్షణ చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో తెలిపారు.ఏటూరు నాగారం అభయారణ్యం పరిధిలో పస్రా, తాడ్వాయి, ఏటూరు నాగారంల నుంచి వచ్చే భక్తుల వాహనాల నుంచి పర్యావరణ రుసుమును అటవీ శాఖ వసూలు చేసింది. ఇలా వచ్చే ఆదాయంలో అటవీ ప్రాంతాల రక్షణకు, ప్లాస్టిక్‌ను తొలగించేందుకు, వన్యప్రాణుల రక్షణకు అటవీ శాఖ వినియోగించనుంది. అయితే జాతర సందర్భంగా మేడారానికి పోటెత్తుతున్న భక్తుల విజ్ఞప్తుల మేరకు జాతర ముగిసే వరకు ఈ ఫీజు వసూలు నిలిపివేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. అయితే జాతరకు వచ్చే భక్తులు అటవీ ప్రాంతాన్ని వీలైనంత పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని అటవీ శాఖ విజ్ఞప్తు చేస్తోంది.

## ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణం

మధుసూదనాచారి, మల్లారెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు ఉన్నారు. కేసీఆర్ తన చాంబర్ లో ప్రత్యేక పూజల అనంతరం స్పీకర్ కార్యాలయంకు వెళ్లి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. ఆ వెంటనే ప్రమాదవ శాత్తూ కేసీఆర్ గాయపడటంతో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయలేదు. తుంటి ఎముక మార్పిడి శస్త్రచికిత్స అనంతరం ఆరు నుంచి ఎనిమిది వారాలు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. దీంతో ఆయన రెండు నెలలుపాటు గజ్వేల్ వ్యవసాయ క్షేత్రంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇప్పుడిప్పుడు కర్ర సాయంతో వైద్యుల పర్యవేక్షణలో నెమ్మదిగా నడుస్తున్నారు. దీంతో ఎమ్మెల్యేగా ప్రమాణం చేయాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. మధ్యాహ్నం 12గంటల ప్రాంతంలో కేసీఆర్ అసెంబ్లీకి చేరుకొని, శాసనసభాపక్ష నేతగా ఆయనకు కేటాయించిన చాంబర్ లో కేసీఆర్ ముందుగా పూజలు చేశారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ ఛాంబర్ కు చేరుకొని మధ్యాహ్నం 12.40 గంటలకు కేసీఆర్ శాసన సభ్యుడిగా ప్రమాణ స్వీకారం పూర్తి చేశారు.

అసెంబ్లీకి కేసీఆర్ వస్తున్నారన్న వార్త నేపథ్యంలో బీఆర్ఎస్, కేసీఆర్ అభిమానులు భారీ సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. దీంతో, అసెంబ్లీ వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. కేసీఆర్ అసెంబ్లీ లో ప్రతిపక్ష నేతగా బాధ్యతలు చేపడతారా లేదా అన్న అంశంపై బీఆర్ఎస్ వర్గాల్లో రకరకాల ప్రచారం జరిగింది. ఆయన మెదక్ ఎంపీ సీటుకు పోటీ చేస్తారని అనుకున్నారు. రేవంత్ రెడ్డి సభా నాయకుడిగా ఉంటే ప్రతిపక్ష నేతగా ఉండటానికి కేసీఆర్ ఇష్టపడరని అనుకున్నారు. కానీ ఇటీవలి కాలంలో కేసీఆర్ కుమారుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ .. కేసీఆర్ అసెంబ్లీకి వస్తారని ప్రకటిస్తున్నారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ వస్తారని కాంగ్రెస్ సంగతి తేలుస్తారని అంటున్నారు. ఫిబ్రవరిలో పులి బయటకు వస్తుందని కేటీఆర్ తెలిపారు. ఆయన చెప్పినట్టుగానే ఫిబ్రవరి ఒకటో తేదీనే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. తర్వాత కేటీఆర్ చెప్పినట్లుగా రాజకీయం మారుతుందా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది.

## మరో రెండు గ్యారంటీల అమలు

సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. వీటిలో రెండింటిని తక్షణమే అమలు చేసేందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం చెప్పారు. ఒక్కో గ్యారంటీ అమలుకు ఎంత ఖర్చవుతుంది.. ఎంత మందికి లబ్ధి కలుగుతుందనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ బడ్జెట్ లోనే వాటికి అవసరమైన నిధులు కేటాయించాలని సీఎం ఆర్థిక శాఖకు సూచించారు. అసెంబ్లీ సమావేశాల్లోపు మరోసారి కేబినేట్ సబ్ కమిటీతో సమావేశమై తుది నిర్ణయం తీసుకుంటామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గత ఏడాది డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన కార్యక్రమం చేపట్టారు. ఇందులో ప్రభుత్వం ప్రకటించిన అయిదు గ్యారంటీలకు అర్హులైన వారందరి నుంచి గ్రామసభలు, వార్డు సభల ద్వారా దరఖాస్తులను స్వీకరించారు. అయిదు గ్యారంటీలకు మొత్తం 1,09,01,255 దరఖాస్తులు నమోదయ్యాయి. జనవరి 12వ తేదీ నాటికే వీటికి సంబంధించిన డేటా ఎంట్రీ రికార్డు సమయంలో పూర్తి చేసినట్లు అధికారులు సీఎంకు నివేదించారు. వచ్చిన దరఖాస్తుల్లో కొందరు ఒకే పేరుతో రెండు మూడు దరఖాస్తులు ఇచ్చారని, కొన్నింటికి ఆధార్, రేషన్ కార్డు నెంబర్లు లేవని అధికారులు వివరించారు. అలాంటి దరఖాస్తులను మరోసారి పరిశీలించాలని, అవసరమైతే క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలన జరపాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. అర్హులైన వారెవరూ నష్టపోకుండా ఒకటికి రెండు సార్లు సరి చూడాలని కోరారు. దరఖాస్తుల్లో తప్పులుంటే వాటిని సరిదిద్దుకునేందుకు ఎంపీడీవో ఆఫీసుల్లో లేదా తదుపరి నిర్వహించే ప్రజా పాలన కార్యక్రమంలో మరోసారి అవకాశమిచ్చే ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. గ్యారంటీల అమలుకు లేని పోని నిబంధనలు పెట్టి ఎవరినీ ఇబ్బంది పెట్టవద్దని చెప్పారు. దరఖాస్తు చేసిన వారిలో అర్హులైన వారందరూ లబ్ధి పొందేలా చూడాలని అన్నారు. దరఖాస్తు చేయని వారుంటే.. నిరంతర ప్రక్రియగా మళ్లీ దరఖాస్తు చేసే అవకాశం కల్పించాలని సీఎం ఆదేశించారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డిజీపీ రవిగుప్తా, ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు, సివిల్ సప్లయిస్ కమిషనర్ డీఎస్ చౌహాన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, హోం శాఖ సెక్రటరీ జితేందర్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, ఇంటలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కామాక్షి.. అందాల ఆరబోత



సినిమాల్లో ఒక విధంగా..అంటే అందంగా, చీరకట్టు ఇలా సంప్రదాయంగా కనిపించే హీరోయిన్లు ..బయట మాత్రం రఫ్ఫాడిస్తారు. వెండితెర మీద సినిమా చూస్తున్నప్పుడు అందులోని కథానాయికలు ఒకలా కనపడతారు, అదే నిజ జీవితంలో సామజిక మాధ్యమంలో వాళ్ళు పోస్ట్ చేసిన ఫోటోలు చూస్తే తెరమీద చూసింది వీళ్ళనేనా అనే సందేహం వస్తుంది. అంతలా ఒకదానితో ఒకటి అసలు పోలికలు వుండవు. 'మా ఊరి పొలిమేర' సినిమా రెండు పార్టులుగా వచ్చింది, మొదటిది డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో నేరుగా విడుదలైతే, రెండోది థియేటర్స్ లో విడుదలైంది. మొదటి పార్టులో ఎంతో బోల్డ్ పాత్రలో కనపడిన కామాక్షి ఆ సినిమాలో ఒక ప్లలెటూరి ఆమె పాత్రలో ఒదిగిపోయింది. ఆ సినిమా ఆమెకి మంచి పేరు తీసుకువస్తే, రెండో పార్టులో కూడా ఆమె అదే పాత్రని కంటిన్యూ చేశారు. ఆ సినిమా పెద్ద విజయం సాధించింది, కామాక్షికి మంచి పేరు తీసుకు వచ్చింది. ఇప్పుడు టాలీవుడ్ ఆమె ఇంకా మంచివి, పెద్దవి చెయ్యాలని అనుకుంటోంది. నిజ జీవితంలో డాక్టర్ గా వున్న కామాక్షి 'పొలిమేర' సినిమా చేతబడి నేపధ్యంగా వచ్చిన కథ కావటంతో, అటువంటివి తాను నమ్మను అని చెప్పారు. ఆ సినిమాకి మాటలు రాయటంలో కూడా కామాక్షి సహాయం చేశారు, అలాగే దర్శకత్వ శాఖలో కూడా పని చేశారు. అన్నీ నేర్చుకోవాలి, తెలుసు కోవాలని అని అంటున్న ఆమె ముందు ముందు దర్శకత్వం చేస్తానేమో అని కూడా చెప్పారు. ఇప్పుడు ఆమె ఒక గ్లామరస్ ఫోటో ఒకటి ఆమె ఇన్‌స్టాగ్రామ్ లో పోస్ట్ చేశారు. అది ఇప్పుడు వైరల్ అవుతోంది. అసలు 'పొలిమేర' సినిమాల వేసింది ఈమేనా అని అందరూ ఆశ్చర్యపోతున్నారు. అంతలా ఈ గ్లామర్ ఫోటోలో కనిపిస్తున్నారు కామాక్షి.

# పెళ్ళికి ఇప్పుడే తొందర లేదంటున్న తృప్తి డిమ్రి



యానిమల్ సినిమాతో మంచి గుర్తింపుతో పాటు.. ముందుగా గుర్తొచ్చే పేరు త్రిప్తి డిమ్రి .అంతకుముందు ఓ డజన్ సినిమాలకు పైగా చేసిన ఆమెకు రాని గుర్తింపు ఈ ఒక్క చిత్రంతో రావడమేగాక ఓవర్‌నైట్ స్టార్ స్టేటస్ సంపాధించింది. ప్రపంచవ్యాప్తంగా మంచి ఫాలోయింగ్, గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం అ అమ్మడు పేరు వాడుకోకుండా ఏ మీడియా సంస్థ లేదంటే అతిశయోక్తి కాదు. ఏదో సందర్భంలో ఆమెకు సంబంధించిన ఏదో ఓ వార్త అయ్యేలా ఘనత దక్కించుకుంది. అయితే ఈ ఒక్క యానిమల్ సినిమాతో సాధించిన పేరుతో ఆఫర్లు త్రిప్తి డిమ్రి ఇంటి తలుపు తడుతున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే తెలుగులో రెండు చిత్రాలకు సైన్ చేసినట్లు తెలుస్తోండగా నమరో నాలుగు బాలీవుడ్ చిగ్రాలను లైన్‌లో పెట్టినట్టు సమాచారం. అయితే ఈ ముద్దుగమ్మ త్వరలోనే పెళ్లి చేసుకోబోతుందనే వార్త నెట్టింట బాగా హల్‌చల్ చేస్తోంది. దే విషయమై ఇటీవల ఓ ఇంటర్వ్యూలో త్రిప్తి డిమ్రి మాట్లాడుతూ పెళ్లికి సంబంధించి తన మనసులోని మాటను బయట పెట్టింది. ఇప్పట్లో తనకు పెళ్లి చేసుకోవాలనే కోరిక లేదని, ప్రస్తుతానికి నా కేరీర్ పైనే దృష్టి పెట్టానని 2030 తర్వాతే పెళ్లి గురించి ఆలోచిస్తానని స్పష్టం చేసింది. అయితే నాకు కాబోయే భర్తకు చిల్లి గవ్వ ఉండకున్నా ఫర్వాలేదని మంచి మనసు ఉండి అవతలి వారిని అర్థం చేసుకునే గుణం ఉంటే చాలని తెలిపింది. దీంతో ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి.

# విజయ్ తనకు బాగా కావాల్సిన వాడు

## నటి రష్మిక మందన్న అంతరంగం





రష్మిక మందన్న ఇప్పుడు మళ్ళీ వార్తల్లో వుంది. ఒక బాలీవుడ్ మీడియాకి తను ఇంటర్వ్యూ ఇచ్చింది, అందులో అన్ని విషయాలు గురించి మాట్లాడుతూ, విజయ్ దేవరకొండ గురించి కూడా మాట్లాడింది. అంటే అతను తనకి ఎంత కావలసినవాడు, అతనితో తనకున్న అనుబంధం అన్నిటికీ ఒక క్లారిటీ ఇచ్చేసింది. తన జీవితంలో విజయ్ ఎటువంటి పాత్ర పోషించాడు అనే విషయం మీద కూడా రష్మిక ఆ ఇంటర్వ్యూ లో మాట్లాడింది.తామిద్దరూ నటులుగా కలిసి పెరిగామని చెప్పుకొంచింది. అందువలన అతను తనకి బాగా కావాల్సిన వాడని, తన జీవితంలో అతని పాత్ర చాలా ముఖ్యమైనది అని కూడా చెప్పింది రష్మిక. 'నా జీవితంలో నేను ఏమి చేసినా అందులో అతని కాంట్రిబ్యూషన్ ఖచ్చితంగా ఉంటుంది. నేను చేసే ప్రతి పనిలో అతని సలహా తీసుకుంటాను, అతని అభిప్రాయం తనకు ఎంతో అవసరమని' రష్మిక ఈ ఇంటర్వ్యూ లో చెప్పింది. ఏదైనా సలహా అడిగితే అతను వెంటనే అవుననే, కాదనో చెప్పాడని, అది ఎందుకు మంచిది, అది ఎందుకు చెయ్యకూడదు అనే విషయాల మీద కూలంకషంగా చెప్పి అప్పుడు తన సలహా ఇస్తాడని చెప్పింది రష్మిక. అందుకే అతను తన జీవితంలో వ్యక్తిగతంగా అందరికంటే ఎంతో ముఖ్యమైన వ్యక్తి అని అతను అంటే ఎంతో గౌరవభావం ఉంటుందని, విజయ్ దేవరకొండ గురించి రష్మీక ప్రస్తావించింది. ఇప్పుడు చెప్పిన ఈ విషయాలను బట్టి, రష్మిక, విజయ్ దేవరకొండల మధ్య వున్న బంధం ఎటువంటిదో అందరికీ అర్థం అయిపోయి ఉంటుంది.

# విశ్వంభర కోసం చిరంజీవి కసరత్తు



చిరంజీవి తన తదుపరి సినిమా దర్శకుడు మల్లిడి వసిష్ఠతో 'విశ్వంభర' సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. సంక్రాంతికి ఒక చిన్న ప్రచార వీడియోని విడుదల చేస్తే అది ఎంత పెద్ద వైరల్ అయిందో కూడా తెలిసిన విషయమే. చిరంజీవి ఈ సినిమా కోసం కొన్ని రోజుల నుండి జిమ్ కి వెళ్లి కసరత్తులు చేస్తున్నారు. అసలు ఈ వయస్సులో చిరంజీవి ఉత్సాహం, అతను కసరత్తులు చేస్తున్న తీరు చూస్తుంటే ఒక యువ నటుడులా కనపడుతున్నారు. అతను అంత చురుకుగా చేస్తున్న ఆ కసరత్తులు వీడియో ఇప్పుడు విడుదల చేశారు, ఇది సామజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. ఇప్పుడొస్తున్న యువనటులకు చిరంజీవి ఈ వయసులో కూడా చేస్తున్న ఇటువంటి కసరత్తులు స్ఫూర్తినిస్తాయి అనటంలో ఎటువంటి సందేహం లేదు. సినిమా చేస్తున్నప్పుడు ఎంత కష్టపడాలో చిరంజీవిని ఈ వీడియోలో చూస్తే అర్థం అవుతుంది. అతనే ఎన్నోమార్లు అన్నారు, కష్టపడకకుండా చెయ్యకపోతే ఎటువంటి ఫలితం రాదు అని. మొదటి షెడ్యూల్ లో భాగంగా సుమారు రెండు వారాలపాటు ఈ 'విశ్వంభర' సినిమా షూటింగ్ లో చిరంజీవి పాల్గొంటారని తెలిసింది.

# మరో పల్లెటూరి ప్రేమకథ..

## రాధామాధవం !




టాలీవుడ్‌లో ప్లలెటూరు కథలు ఎప్పుడూ హిట్ ఫార్ములాయే.పల్లెటూరి నేపథ్యంలో వచ్చిన మెజారిటీ ప్రేమ కథలు విజయాలు సాధించాయి. ఆ జానర్ చిత్రాలకు ఎప్పుడూ ప్రేక్షకాదరణ ఉంటుంది. ఇప్పుడు కొత్తగా మరో ప్రేమకథా చిత్రం తెరకెక్కుతోంది. యువనటులు వినాయక్ దేశాయ్, అపర్ణా దేశాయ్ జంటగా రూపుదిద్దుకొంటున్న ప్రేమకథా చిత్రం 'రాధామాధవం' . ఈ సినిమాకు దాసరి ఇస్సా దర్శకత్వం వహిస్తుండగా.. గోనాల్ వెంకటేశ్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ కంప్లీట్ చేసుకోగా ప్రస్తుతం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. టాలీవుడ్ నటుడు శ్రీకాంత్ చేతుల మీదుగా ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. ట్రైలర్ బాగుందని మంచి ప్లలెటూరి ప్రేమకథ చూడబోతున్నామని ఫీలింగ్ కలిగించిందని వెల్లడించారు. ఇక ఈ మూవీ మంచి హిట్ అవ్వాలని కోరుకుంటున్నట్లు శ్రీకాంత్ చెప్పారు. ఈ మూవీ విడుదల తేదీని త్వరలోనే ప్రకటించనున్నట్లు చిత్ర యునిట్ వెల్లడించింది.

# శర్వానంద్‌తో జతకట్టనున్న మాళవికా నాయర్



టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా ప్రాజెక్ట్ 'మనమే'. వర్కింగ్ టైటిల్‌తో వస్తున్న ఈ సినిమా కోసం ఆడియెన్స్ ఎంతగానో ఎదురుచూస్తుండగా.. ఈ సినిమాను శమంతకమణి, దేవదాస్ చిత్రాల ఫేమ్ శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే ఈ సినిమా పూర్తి అవ్వకముందే మరో సినిమా సైన్ చేశాడు శర్వానంద్. లూజర్ తో మంచి పేరు తెచ్చుకున్న అభిలాష్ రెడ్డితో తన తదుపరి వెంచర్‌లో శర్వానంద్ నటించనున్నారు. అయితే ఈ ప్రాజెక్ట్ సంబంధించి ప్రస్తుతం ప్రీ ప్రోడక్షన్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇదిలావుంటే.. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ మూవీలో హీరోయిన్‌గా టాలీవుడ్ నటి మహానటి ఫేమ్ మాళవిక నాయర్ ను తీసుకొనే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ కోసం మాళవిక నాయర్ ను మేకర్స్ సంప్రదించగా.. మాళవిక గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్. యువి క్రియేషన్స్ ఈ ప్రాజెక్ట్ ను నిర్మించే అవకాశాలు కనిపిస్తున్నాయి.




# సంజయ్‌లీలా భన్సాలి.. హీరామండి

పీరియాడిక్ డ్రామా, యాక్షన్ ఎంటర్‌టైనర్, ప్రేమకథలు ఇలా జానర్ ఏదైనా కానీ తనదైన చిత్రాలతో ప్రేక్షకులను మెప్పిస్తుంటారు ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ. దేవదాస్, గంగూబాయి కతియావాడి, బాజీరావ్ మస్తానీ, రామ్ లీలా వంటి చిత్రాలతో బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. అయితే భన్సాలీ నిర్మాతగా మారి తెరకెక్కిస్తున్న తాజా వెబ్ సిరీస్ హీరామండి: ది డైమండ్ బజార్. ఈ చిత్రానికి భన్సాలీతో పాటు విభు పూరి, మితాక్షర కుమార్ సంయుక్తంగా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సిరీస్ తో డిజిటల్ ఎ÷-లాట్ ఫామ్ లోకి అడుగు పెడుతున్నారు భన్సాలీ. ఈ సిరీస్ నెట్‌ప్లిక్స్‌లో నేరుగా విడుదల కానుండగా.. దీనికి సంబంధించిన ఫస్ట్‌లుక్‌తో పాటు గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇక ఈ ఫస్ట్ లుక్ గమనిస్తే.. బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ మనీషా కొయిరాలా, సోనాక్షి సిన్హా, అదితి రావ్ హైదరీ, రిచా చద్దా, షర్మిన్ సెగల్, సంజీదా షేక్‌లు మహారాణుల మాదిరిగా దర్శనం ఇచ్చారు. ఒకే ఫ్రేమ్ లో అందాల తారలను దించేశారు. ఈ సిరీస్ కథ విషయానికి వస్తే.. ఇండిపెండెన్స్‌కు ముందు పాకిస్తాన్ లాహోర్‌లో ఉన్న వేశ్యల జీవితాల ఆధారంగా ఈ సిరీస్ రానున్నట్లు తెలుస్తుంది.

# నెంబర్ ప్లేట్లు లేకుండానే రోడ్లపై వాహనాలు

- టీఆర్ రిజిస్ట్రేషన్ నెంబర్లు లేకుండా రోడ్లపై వాహనాలు
- వాహనాల తనిఖీలలో వీటిపై చర్యలు ఉండావా.?
- ప్రమాదం చేసిపోతే నెంబర్ లేని కార్లు, ద్విచక్ర వాహనాలు దొరకడం ఎలా.?
- కొత్త కార్లు కొన్నప్పుడు టీఆర్ నెంబర్ ఇచ్చిన ఎందుకు పెట్టడం లేదు.?
- బండి నెంబర్లు ఉండదు, హెల్మెట్ పెట్టుకోరు, పోలీసులు పట్టుకోరు
- గ్రేటర్ హైదరాబాదులో టీఆర్ నెంబర్ లేకుండా రోడ్లపై బండ్లు తిరగవచ్చా.?
- ట్రాఫిక్ పోలీసులు సమస్య తెలిసి కూడా ఎందుకు స్పందించడం లేదు





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ షోరూం లలో కొత్త కార్లు ద్విచక్ర వాహనాలు కొంటున్నారు. కానీ వాటికి టిఆర్ నెంబరు ఇచ్చిన వాహనాలపై టిఆర్ నెంబర్ పెట్టుకోకుండా, నెంబర్ లేకుండా ఇష్టానుసారంగా రోడ్లపై వాహనాలు తిరుగుతున్న ట్రాఫిక్ పోలీసులు మాత్రం చూస్తూ మౌనంగా ఉంటున్నారాన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాహనాల నెంబర్లు లేకుండా హెల్మెట్ లేకుండా వాహనాలు తిరుగుతున్న పోలీసులు మాత్రం ఆ వాహనాలను ఆపి చర్యలు తీసుకునే ప్రయత్నం ఏ మాత్రం చేయడం లేదని నగరవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నగరంలో బడా బడా బాబులు రిజిస్ట్రేషన్ లేకుండా టిఆర్ నెంబర్ లేకుండా రోడ్లపై తిరుగుతున్న ట్రాఫిక్ పోలీసులు మాత్రం చూసి చూడనట్టు ఉంటున్నారని రిజిస్ట్రేషన్ చేపించుకోకుండా విచ్చలవిడిగా డ్రైవ్ చేస్తూ తిరుగుతున్న పోలీసులు ప్రత్యేక దృష్టి సాధించాలని నెంబర్ లేని వాహనాలకు 100% ఫైన్ వేయాలని రిజిస్ట్రేషన్ టైం అయిపోయాక పర్మనెంట్ నెంబర్ లేకుండా టెంపరరీ నెంబర్ పై వాహనాలు రోడ్డుపై కనిపిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, చాలా వాహనాలు టెంపరరీ నెంబర్ కూడా లేకుండా యదేచ్ఛగా తిరుగుతున్నారని ఏదైనా ప్రమాదం జరిగితే పోలీసులు గుర్తించడం ఎలా అని ప్రజల ప్రశ్నిస్తున్నారు. సామాన్యుడు హెల్మెట్ పెట్టుకోకుంటే ఫోటో కొట్టి ఫైన్ వేస్తారే మరి కార్లకు నెంబర్ లేకుండా తిరుగుతున్న ఫైన్లు వేయడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.

### గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విచ్చలవిడిగా నెంబర్ లేని కార్లు..

ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాదులో ఈ మధ్య కాలంలో విచ్చలవిడిగా ఫైనాన్స్ కంపెనీలు టూ వీలర్ ఫోర్ వీలర్ వాహనాలకు ఫైనాన్స్ ఇవ్వడంతో ప్రతి ఒక్కరు కార్లను తీసుకొని రిజిస్ట్రేషన్ చేపించకుండా టిఆర్ నెంబర్ కూడా వేయకుండా రోడ్లపై దర్జాగా తిరుగుతున్నారని ప్రమాదాలు సంభవిస్తే అప్పుడు పరిస్థితి ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు టిఆర్ వాహనాలను ఎక్కడ కూడా ఆపి పేపర్లు తనిఖీ చేయడం లేదని టీఆర్ వాహనాలపై నెంబర్ వేసుకోకుండా, హెల్మెట్ లేకుండా రోడ్లపై యదేచ్చగా తిరుగుతున్న ట్రాఫిక్ పోలీసులు చోద్యం చూస్తున్నారు తప్ప చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ట్రాఫిక్ రూల్స్ ప్రకారం ఒక నెల లోపల రిజిస్ట్రేషన్ చేపించుకోవాలని అలాకాకుండా పర్మినెంట్ నెంబర్ లేకుండా రోడ్లపై తిరుగువచ్చా.?

### ఫోటోలకే పరిమితమా, తనిఖీలు ఉండవా.?

గ్రేటర్ హైదరాబాదులో కానిస్టేబుల్ హెల్మెట్ లేని వాళ్ళ ఫోటోలు తీస్తున్నారే తప్ప రిజిస్ట్రేషన్ లేని వాహనాలకు ఎక్కడైనా తనిఖీలు చేస్తున్నారా.? యువత కొత్త వాహనాలు కొని రిజిస్ట్రేషన్ చేపించుకోకుండా రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతున్నారని ప్రమాదాలు సంభవిస్తే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ట్రాఫిక్ పోలీస్ ఉన్నత అధికారులు, ఆర్టిఏ అధికారులకు రోడ్లపై టిఆర్ నెంబర్ లేకుండా తిరిగే వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలను ఇవ్వాలని గ్రేటర్ హైదరాబాదులో ట్రాఫిక్ పోలీసులు ఫోటోలు తప్ప ట్రాఫిక్ నియంత్రణపై శ్రద్ధ చూపడం లేదని ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ఏ విధమైన ఆదేశాలు ఇస్తారో చూడాలి.

# అక్రమ సంపాదనకు మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ అధికారులు టాప్

- అడ్డగోలుగా అనుమతులు, అక్రమ కట్టడాలు - ముడుపులు తీసుకుని పట్టించుకోని సెక్షన్ ఆఫీసర్







మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) మల్కాజిగిరి లో అక్రమ కట్టడాలకు హద్దు అదుపు లేకుండా పోతొంది. ఎక్కడ చూసినా అక్రమ కట్టడాలే కనిపిస్తాయి సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్లలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు సాగుతున్నా కూడా టౌన్ ప్లానింగ్ అధికారులు మౌనం వహించడం వెనుక ఉన్న అసలు రహస్యం చెప్పకనే తెలుస్తోంది. ముడుపులు ముట్టిన చోట మౌనం వహిస్తూ ముడుపులు అందనిచోట నోటీసిలు జారీ చేస్తూ సామాన్యులను బెదిరించి ముక్కు పిండి వసూళ్ల దందా ప్రారంభించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ స్థలాలు , రోడ్లు కబ్జా పై కాలనీవాసులనుంచి ఫిర్యాదు వచ్చినా కూడా పట్టించుకోకుండా వ్యవహరించడంపై కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ అధికారుల రూటే వేరు, అధికారులు చుట్టూ ఒక రక్షణ వల ఏర్పాటు చేసుకుని మరీ వసూళ్లు చేస్తారు దీనికోసం ఒక ప్రత్యేక టీం ఏర్పాటు చేసుకున్నారు. ఇదంతా ఒక సినిమా చూస్తున్నట్లు డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్ స్థాయి అధికారులు కూడా మౌనం వహించడం వెనుక అసలైన కారణాలు ఏముంటాయి అని స్థానికులు గుసగుసలాడకుంటున్నారు. మౌలాలి 138వ డివిజన్ ఎం జే కాలనిలో నిర్మిస్తున్న ఈ అక్రమ కట్టడం చుస్తే అధికారుల వసూళ్ల ఏస్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు, కేటాయించిన అనుమతులు కన్నా అక్రమంగా అదనపు అంతస్తులు నిర్మించడంపై అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారో అనే అంశం చర్చనీయాంశంగా మారింది. ఉన్నత అధికారులకు కూడా నెలసరి మామూళ్లు ముట్టడం కారణంగానే జోనల్ స్థాయి అధికారులు కూడా మౌనం వహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. దీని కారణంగా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చాల్సిన అధికారులు ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఇలాంటి అక్రమాలను అరికట్టాల్సిన విజిలెన్స్ అధికారులు కూడా ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కాని స్థితి మల్కాజిగిరి లో ఉంది . ఇప్పటికైన ప్రభుత్వ శాఖలలో అక్రమాలను నిర్మూలించే ఎసిబి, విజిలెన్స్ అధికారులు ఇలాంటి లంచగొండి అధికారులకు చెక్ పెట్టె విధంగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు.

# రోడ్ల ఆక్రమణపై చర్యలేవి.?

- బాధ్యతారాహిత్యంలో టౌన్ ప్లానింగ్ అధికారులు
- ఫిర్యాదులపై స్పందించరు ఓన్లీ సెటిల్మెంట్స్



**బడంగ్ పేట్ (ప్రశ్న న్యూస్)** బడంగ్ పేట్ మున్సిఫల్ కార్పోరేషన్ పరిధిలోని శ్రీసాయిభాలాజీ హెూమ్స్ పేస్1, పేస్ 2 లో రోడ్ల ఆక్రమణలతో ధారుణ పరిస్థితులు నెలకొన్నాయి. పేరుకే 30 పీట్ల రోడ్లు కాని టూవీలర్లు కూడా తిరగలేని పరిస్థితులు నెలకొన్నాయి. ప్రతి ఇంటి ముందు రోడ్లపై అడ్డంగా బండ రాళ్ళను పెట్టి వాహణ దారులకు తీవ్ర ఇబ్బందులు సృష్టిస్తున్నారు. అలాగే గృహనిర్మాణాలు చేపట్టే వారు సామాగ్రిని రోడ్ల పై వేసి అక్కడే నిర్మాణ పనులు చేస్తుండడంతో పాదచారులు సైతం సంచరించలేని దృర్బర పరిస్థితులు నెలకొన్నాయి. దీనికి తోడు చలికాలం, ఎండకాలం, వర్షాకాలం అనే తేడా లేకుండా సీసీ రోడ్లపై నీటి వరదలు పారిస్తున్నారు. దీంతో టూవీలర్ వాహణదారులు తరచు ప్రమాధాలకు గురవుచున్న సఘటనలెన్నో ఉన్నాయి. ఇదిలాఉండగా రోడ్డు కిరువైపులా పార్కింగ్ చేస్తున్న వాహణల చుట్టు రోడ్డుపై ఇటుకలు, సిమెంట్ తో వేస్తున్న పెన్సింగ్ లు తీవ్ర అసౌకర్యంగా మారాయి. రోడ్లు ఏ ఒక్కరి సొత్తుకాదని,ఇవి ప్రజల సొత్తని వీటిని కాపాడే భాధ్యత మున్సిఫల్ కార్పోరేషన్ దే. ఇప్పటికైనా మున్సిఫల్ కార్పోరేషన్ అధికారులు స్పందించి కాలనీలో జరుగుచున్న రోడ్డు ఆక్రమణలు ప్రమాధకరంగా మారిన స్పీడ్ బ్రేక్ లను తొలగించి ప్రజలకు ఎదురవుచున్న అసౌకర్యాలను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుచున్నారు.

# ముగిసిన సర్పంచ్‌ల పదవీ కాలం..

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** తెలంగాణలో సర్పంచ్‌ల పదవీకాలం ముగిసింది. ఫిబ్రవరి (ఒకటి నుంచి సర్పంచ్‌ల పదవీకాలం ముగుస్తుండటంతో...పాలనను అధికారుల కు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో వారి నుంచి రికార్డులు స్వాధీనం చేసుకోవాలని గ్రామ కార్యదర్శులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. చెక్ బుక్కులు, డిజిటల్ సంతకాల "కీ"లను తీసుకోవాలని సూచించింది. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి గ్రామాల్లో ప్రత్యేకాధికారులు బాధ్యతలు చేపట్టనున్నారు. గురువారంతో సర్పంచుల పదవీకాలం ముగుస్తున్నందున... సర్పంచులు, ఉప సర్పంచుల నుంచి రికార్డులు, చెక్ బుక్కులు, డిజిటల్ సంతకాల కీలను బుధవారమే స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఎవరైనా ఈ ఆదేశాలు పాటించకపోతే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు.ఫిబ్రవరి మూడో తేదీన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేకాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తారు. అన్ని మండల కేంద్రాలకు జిల్లా స్థాయి అధికారి ప్రత్యేక అధికారిగా వ్యవహరించనున్నారు. మేజర్ గ్రామ పంచాయతీలకు తహసీల్దార్లు, ఎక్కువ జనాభా ఉన్న పంచాయతీలకు ఎంపీడీవోలు, జనాభా ప్రాతిపదికన డిప్యూటీ తహసీల్దార్లు, మండల పంచాయతీ అధికారులను ప్రత్యేకాధికారులుగా నియమించనుంది ప్రభుత్వం. ఈ సందర్భంగా పాలన ఎలా ఉండాలో వారికి మంత్రి దిశానిర్దేశం చేయనున్నారు.ఎన్నికల షెడ్యూల్ వచ్చే వరకు తమనే పదవిలో కొనసాగించాలంటూ సర్పంచులు కోరుకుంటున్నారు. అయితే పొడిగింపుపై ప్రభుత్వం ససేమిరా అంటోంది. తమ పెండింగ్‌లో ఉన్న బిల్లులు మంజూరు చేసిన తర్వాత స్పెషల్ ఆఫీసర్లకు పాలన అప్పగించాలని కోరుతున్నారు. కొత్త గ్రామ పంచాయతీల నిర్మాణం, శ్మశాన వాటిక, ప్రకృతి వనం లాంటి కార్యక్రమాలను గత ప్రభుత్వం టార్గెట్ గా పెట్టింది. దీంతో చాలా మంది సర్పంచులు...అప్పులు చేసి పనులను పూర్తి చేశారు. బిల్లుల మంజూరులో కేసీఆర్ సర్కార్ తీవ్ర జాప్యం చేసింది. అందుకే తమను కొనసాగించాలని సర్పంచులు కోరుతున్నారు.ప్రస్తుతం డిజిటల్ సంతకాల కీలు, పెన్‌డ్రైవ్‌ల రూపంలో సర్పంచులు, ఉప సర్పంచుల వద్ద ఉన్నాయి. దీంతో వాటిని పంచాయతీ కార్యదర్శులు స్వాధీనం చేసుకోనున్నారు. ఫిబ్రవరి రెండో తేదీన విధుల్లో చేరనున్న ప్రత్యేక అధికారులకు...ప్రభుత్వం డిజిటల్ సంతకాల కీ లను ఇవ్వనున్నారు. ఇప్పటి వరకు సర్పంచులు, ఉప సర్పంచులకు జాయింట్ చెక్‌పవర్ కొనసాగింది. ఫిబ్రవరి 2 నుంచి ప్రత్యేకాధికారి, పంచాయతీ కార్యదర్శికి జాయింట్ చెక్‌పవర్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అభివృద్ధి పనులకు సంబంధించి అధికారుల సంతకాలతో నిధులు డ్రా చేసుకొని వీలు కల్పించింది.

# పురుషులకు మాత్రమే

### ఇబ్రహీంపట్నం-ఎల్బీనగర్ రూట్‌లో బస్సు సర్వీసు..!

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** : ఇది నా సీటు అంటూ ధైర్యంగా కూర్చుని ప్రయాణం చేసే రోజులు మగవారికి వచ్చేశాయి. ఇన్ని రోజులు తెలంగాణ ప్రభుత్వ 'మహాలక్ష్మి పథకం'లో భాగంగా టీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాలు కల్పించిన విషయం తెలసిందే. అయితే దీని వల్ల మగవారికి సీట్లు లేకుండా పోయాయి. ఎంత దూరమైన నిలబడి ప్రయాణం చేయాల్సి వచ్చింది. కాగా..ఇప్పుడు పురుషుల కోసం ప్రత్యేక బస్సులు ప్రారంభించినట్లు తెలుస్తోంది. 'పురుషులు మాత్రమే' అనే బోర్డుతో ఓ ఆర్టీసీ బస్సు హైదరాబాద్ లో దర్శనమిచ్చింది. దీంతో మగవాళ్ళు మనకు కూడా స్వాతంత్ర్యం వచ్చిందని ఎగిరి గంతేస్తున్నారు. హమ్మయ్య పురుషులకు కూడా సీట్లు దొరికి కూర్చునే రోజులు వచ్చేశాయంటూ.. లేచింది పురుష ప్రపంచం అంటూ.. ఆనందం వ్యక్తం చేస్తున్నారు.కాగా.. 'మహాలక్ష్మి పథకం'లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం టీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్న సంగతి తెలిసిందే. డిసెంబర్ 9 నుంచి ఈ పథకం అమల్లోకి రాగానే తెలంగాణ వ్యాప్తంగా మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లు ఎక్కడి నుంచి ఎక్కడికైనా స్వేచ్ఛగా ప్రయాణించే అవకాశం కల్పించారు. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో దేనికైనా తెలంగాణ గుర్తింపు కార్డు చూపించి జీరో టికెట్ తీసుకుని ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారు. ఈ పథకం అమలులోకి వచ్చినప్పటి నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఎన్నడూ లేనంతగా రద్దీ పెరిగింది. గతంలో రోజుకు 12-14 లక్షల మంది మహిళా ప్రయాణికులు రాగా, ప్రస్తుతం వారి సంఖ్య 30 లక్షలకుపైగా ఉన్నట్లు ఆర్టీసీ అధికారులు వెల్లడించిన గణాంకాలు చెబుతున్నాయి. బస్సుల్లో పురుషులకు కేటాయించిన సీట్లలో మహిళా ప్రయాణికులు కూర్చుంటున్నారు. దీంతో.. పురుషులు తమకు కేటాయించిన సీట్ల నుండి లేవాలని మహిళలకు చెప్పలేక ఎంతదూరమైన ప్రయాణం చేయాల్సి వస్తుంది. ఇది పురుషుల సీటు అని ఒకవేళ అడిగినా.. గొడవలకు దారితీస్తోంది. దీంతో తమ కోసం ప్రత్యేక బస్సులు నడపాలని.. లేదంటే అదనపు సర్వీసులు నడపాలని పలువురు మగవారు కోరుతున్నారు. ఈ మేరకు పలువురు మగ ప్రయాణికులు వీడియోలు తీసి ఆర్టీసీ అధికారులకు వినతులు పంపుతున్నారు.ఉచిత బస్సు ప్రయాణాన్ని రద్దు చేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలంటూ హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి హైకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో అవసరమైన రూట్లు, సమయాల్లో పురుషుల కోసం ప్రత్యేక బస్సులను నడిపేందుకు ఆర్టీసీ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ %--% ఇబ్రహీంపట్నం- ఎల్‌బీ నగర్ రూట్‌లో ఓ ఆర్టీసీ బస్సు 'పురుషులకు మాత్రమే' అనే బోర్డుతో కనిపించింది. గతంలో ఆర్టీసీ బస్సులు 'మహిళలకు మాత్రమే' అనే బోర్డు పెట్టేవి. ఇప్పుడు - పురుషులు మాత్రమే - అని చెప్పడంతో ప్రయాణికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. తమ బాధలను అర్థం చేసుకుని పురుషుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసిందని వారు ఆనందంగా ఉబ్బితబ్బిబ్బు అవుతున్నారు. పురుషులకు కూడా మంచి రోజులు వచ్చాయని అంటున్నారు. ఇప్పుడు అందుకు సంబంధించిన ఓ ఫోటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 'ఇది నా సీటు అంటూ ఓ వ్యక్తి ధైర్యంగా కూర్చుని ప్రయాణించే రోజులు వచ్చాయి' అని ఆ ఫోటో చెబుతోందని కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు. అయితే ఈ రూట్‌లో మాత్రమే పురుషుల కోసం ప్రత్యేక బస్సులు నడుపుతున్నారా.. లేక అన్ని రూట్లలో తిరుగుతున్నారా.. అనేది తెలియాల్సి ఉంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588